

16వ పేజీలో...

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 10, డిసెంబర్ 2024 16 పేజీలు



# యాప్ ద్వారా.. లబ్దిదారుల గుర్తింపు

**ఈ నెలాఖరులోపు దరఖాస్తుల పరిశీలన పూర్తికి చర్యలు**

**నియోజకవర్గానికి 3500 గృహాల కేటాయింపు**





ప్రభాతవార్త
ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం

ఎట్టకేలకు ఇందిరమ్మ గృహాల దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేశారు. కొద్దిరోజులుగా ఇందిరమ్మ గృహాల కేటాయింపు పై ప్రభుత్వము దృష్టిసారించింది. ప్రతిపక్ష పార్టీల నాయకులు, దరఖాస్తుదారుల నుండి ఒత్తిడి రావడంతో ఇళ్ల కేటాయింపు తప్పడం లేదు. ఒక్కొక్క నియోజకవర్గానికి ముందుగా 3,500 గృహాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రజాపాలనలో, ప్రతి సోమవారము జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో గృహాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. రోజురోజుకు దరఖాస్తులు పెరుగుతున్నాయి.

2వ పేజీలో...

తెల్ల కార్డు కలిగిన వారంతా దరఖాస్తులు చేసుకున్నారు. కొద్దిరోజులుగా గృహాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించేందుకుగాను ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఇందుకుగాను మొబైల్ యాప్ ను ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాప్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. సదరు యాప్ లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల వివరాలను పొందుపరిచేందుకు



కార్యదర్శులు సిద్ధమయ్యారు. యాప్ లో అడిగిన వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గానికి 3500 గృహాలు కేటాయించగా గ్రామానికి 25 నుండి 30 వరకు గృహాలు కేటాయించే అవకాశం కనిపిస్తుంది. అర్హులు ఎక్కువమంది ఉన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారంతా దరఖాస్తులు చేసుకోవడంతో మొదటి విడత లో అందరికీ గృహాలు వస్తాయనుకోవటం

# కలెక్టరేట్ ట్రెజరీ విభాగంలో.. కలకలం

## ఏసీబికి పట్టుబడ్డ ట్రెజరీ అకౌంటెంట్ నగేష్



2వ పేజీలో...

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఒకవైపు అవినీతి నిరోధక వారోత్సవాలు ముమ్మరంగా జరుగుతున్నాయి, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని ప్రోత్సహించవద్దని ర్యాలీలు సభలో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అవినీతిని కూకటి వేళ్ళనుంచి పేకలించి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. మరోవైపు అవినీతిపరులు అవినీతిని ప్రోత్సహిస్తూ జలగల్లా పీక్కు తింటున్నారు. ఈనెల 5వ తేదీ అవినీతి నిరోధక వారోత్సవాలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలో అవినీతి పర్యవసనాల పై జిల్లా జడ్జ్ కే రాజగోపాల్ వాటి దుష్ఫలితాలపై ప్రాముఖ్యతను వివరిస్తూ చాటి చెప్పారు అవినీతిని నిర్మూలిద్దాం అవినీతి రహితసమాజాన్ని అన్ని స్థాయిల్లో

**అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీ**

**4 లక్షల ఏరియర్స్ కోసం రూ.40 వేలు డిమాండ్**

**కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తాం**

**ఏసీబీ డీఎస్పీ వై రమేష్ వెల్లడి**



8వ పేజీలో...

# పురపాలకానికి ఆదాయమే.. కొలమానమా..?

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇసొంటరా అంటే ఇల్లంతా నాదే అన్న సామెతను పెద్దవాళ్లు ఏ అనుభవంతో చెప్పారో కానీ అది నిజమని ఇల్లెందులో భూఆక్రమణ నిర్మాణాదారులు రుజువు చేస్తున్నారు...ఇల్లెందు పురపాలకం పరిధిలో ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టినా పురపాలకం ఇంటినెంబర్లను కేటాయిస్తుండటం...ప్రభుత్వ భూముల రక్షణ తమది కాదు రెవెన్యూదే అనే మాటలను పురపాలక అధికారులు బాహాటంగానే చెప్తుండటం... ఇలా ఇప్పటికే అక్రమ నిర్మాణాలకు ఇంటినెంబర్లను కేటాయించడం...వాటికి పన్నులను సైతం తీసుకుంటుండటంతో ఇదే అదునుగా భావించి ప్రభుత్వ భూముల ఆక్రమణ...వాటిలో పక్కా భవనాలు..ఆపై ఓనర్‌షిప్ సర్టిఫికేట్లు చక చకా జరిగిపోతుండటం గమనార్హం.

-ప్రభుత్వ భూములను రక్షించే బాధ్యత లేదా..?
-టీపాస్‌లో అనుమతుల నిరాకరణ...నిర్మాణాలు ఆపేదేలే..
-నోటీసులిచ్చినా .తగ్గేదేలే అంటున్న ఆక్రమణ నిర్మాణదారులు
-పేదోడు కడుతుంటే కటునిబంధనలు..పెద్దవాళ్ల జోలికే వెళ్లరు
-అక్రమ భవనాలకు మున్సిపల్ ఇంటినెంబర్లు...ఆదాయం కోసమేనట..?
-అన్యాక్రమాంతమవుతున్న 609 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూములు

# నేటి నుంచి సమ్మెలోకి కేజీబీవీ సిబ్బంది....!

8వ పేజీలో...

## యాప్ ద్వారా లబ్ధిదారుల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి..)

జరగని పని. దశలవారీగా గృహాలు మంజూరు చేస్తేనే దరఖాస్తుదారులందరికీ న్యాయం జరుగుతుంది. పంచాయతీ కార్యదర్శులు కూడా దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసేందుకు ఆసక్తి చూపటం లేదు. గ్రామాల్లో దరఖాస్తుదారుల నుండి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందిరమ్మ గృహము మంజూరు కాకపోతే కార్యదర్శులు బాధ్యులుగా చూపించి విమర్శలు గుప్పించే అవకాశం ఉంది. దీంతో కార్యదర్శులు కూడా దరఖాస్తుల పరిశీలనకు యాప్ లో వివరాల నమోదుకు వెనకంజ వేస్తున్నారు. అధికారులు మాత్రం ఈ నెల ఆఖరి వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు సోమవారము అధికారులతో సమావేశం నిర్వహించి ఈ నెలాఖరు నాటికి దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. వాస్తవాలను యాప్ లో రూపొందించాలన్నారు. తొలి విడతలో స్వంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వము అందించనుంది. మహిళల పేరు మీద ఈ పైకము మంజూరు చేస్తారు. ముందుగా దళితులు, గిరిజనులు, పేదలు, వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్లను కేటాయించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వము మూడు గృహాల ఆకృతులను రూపొందించింది. మున్సిపాలిటీలలో వార్డు అధికారి, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను గుర్తించనున్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి లబ్ధిదారులను ఎంపిక చేసిన అనంతరము ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఈ మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను కూడా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గృహాల కేటాయింపులో ఇందిరమ్మ కమిటీల సభ్యులు కూడా ప్రధాన పాత్ర పోషించనున్నారు. దరఖాస్తుల పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు అంతగా ఆసక్తి చూపకపోయినప్పటికీ కలెక్టర్ల ఆదేశాల మేరకు వివరాలను యాప్ లో నమోదు చేయక తప్పడం లేదు.

# పోడు భూములకు పట్టాలివ్వాలి

**-ఏజెన్సీలో మైనింగ్ వ్యవస్థ రద్దు చేయాలి**

**-సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పాదయాత్ర**



సారపాక, ప్రభాతవార్త :

సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ప్రారంభించిన పాదయాత్ర సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ పీవో బి.రాహుల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... జీవో నెంబర్ 3 ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వాలని, రొళ్ళఆడు సీతారామప్రాజెక్టు గిరిజన రైతులకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం ప్రజలందరికీ నీరు అందించేలా గత ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసినట్లు మ్యాప్‌లో ప్రాజెక్టు నిర్మాణం ఉందని, కానీ ప్రస్తుత పాలకులు సత్తుపల్లి తరలించుకుని పోయారని, దీంతో ఇల్లందు గిరిజన ప్రజలు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఏజెన్సీలో మైనింగ్ వ్యవస్థ రద్దు చేయాలని, హెవీ వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులను తొలగించారని, వారిని రిటర్న్ తీసుకోవాలని లేదంటే పోరాట కార్యాచరణ రూపొందించి మొదలు పెడతామని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. పాదయాత్రలో రాష్ట్ర నాయకులు బానోత్ హుస్సేన్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివనాయక్, జిల్లా జనరల్ సెక్రటరి జర్పుల లచ్చునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బట్టు హుస్సేన్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ పూల్‌సింగ్ నాయక్, మండల అధ్యక్షులు భూక్య దేవ్‌సింగ్, జిల్లా ప్రధాన నాయకులు గుగులోత్ రాజ్‌కుమార్,ధరవతు క్రిష్ణ, భూక్య సేవన నాయక్, లాకవత వంశీ, భూక్య విజయ్‌కుమార్, గుగులోత్ రాజేందర్, పర్మెష్, భూక్య కుమార్, మాలోత్ గంపీ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి ఏర్పాట్ల గురించి జరిగే సమీక్షా సమావేశానికి అధికారులు హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

జనవరి 9,10వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం పదవ తేదీ ఉదయం 11:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు.




## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

కలెక్టరేట్ కార్యాలయం లో సోమవారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్స వం ఘనంగా జరుపుకున్నారు. దివ్యాంగుల దినోత్సవం లో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు అయినప్పటికీ కూడా వారు ప్రతిభలో ముందంజలో ఉన్నారని కొనియాడారు, దివ్యాంగులు తమ ప్రతిభను చాటి వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, దివ్యాంగులు శరీర లోపమే కానీ మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులైన కానీ వారు పనిచేసిన తీరు ను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రశంసించారు . గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలలో వంద రోజులు పూర్తిచేసిన దివ్యాంగులకు ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పని కల్పించిన ఏపీఓలకు, టి ఏ లకు, ఎఫ్ఏ లకు, ఈసీలకు సమ్మానం ,ప్రశంసా పత్రాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిపిఒ నారాయణరెడ్డి, డిడబ్ల్యూఒ నరసింహారావు, అడిషనల్ డిఆర్డిఒ సెల్ఫ్ రామ్ సురేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, డిపిఎంలు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ట్రెజరీ విభాగంలో కలకలం

(మొదటి పేజీ తరువాయి..)



ఎదుర్కోవాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో అవగాహన కల్పించిన విషయం తెలిసిందే ,, సరిగ్గా వారం రోజుల వ్యవధిలోని బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత రాహిత్యాన్ని మరిచి ఓ మహిళను పలుమార్లు ఇబ్బంది పెట్టి చివరకు అవినీతి నిరోధక అధికారుల తనిఖీలో రెడ్ హ్యాండ్ గా పట్టుబడిన సంఘటన ఖమ్మంలో సంచలనం సృష్టించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డిఎస్పి వై రమేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని ట్రెజరీ విభాగంలో కలకలం సృష్టించింది ఆ శాఖ అధికారులు ముకుమ్మడిగా సోదాలు నిర్వహించడంతో ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ కట్టా నగేష్ ను వలపన్ని పట్టుకున్నారు. విశ్రాంత అటెండర్ భార్యకు రావలసిన రూ4 లక్షలఏరియర్స్ మంజూరు కొరకు పెన్షనర్ నుండి 10 శాతం అనగా రూ40వేడిమాండ్ చేశాడు. ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటెండర్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యాడు. తన భర్త కు రావలసిన ఏరియర్స్ పెన్షన్ కోసం ఆమె దరఖాస్తు చేసు కుంది, సీనియర్ అకౌంటెంట్ నగేష్ తో ఆమె ఫోన్లో మాట్లాడిన ఆడియో వీడియో రికార్డుల ఆధారంగా నిర్ధారణ కావడంతో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు, బాధితురాలు ఏరియర్స్ మంజూరు కోసం సోమవారం ఉద్యోగ నగేష్ తో చర్చిస్తున్న క్రమంలో మరోసారి ఆమెను తన వాటా రూ 40వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు, దీంతో అక్కడే కాపు వేసి ఉన్న ఏసీబీ డిఎస్పి వాళ్లకు చిక్కాడు ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ తరలించనున్నట్లుస్పష్టం చేశారు.

## రైలు కింద పడి విద్యార్థిని ఆత్మహత్య

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 9 ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని మమతా రోడ్‌లో ఓ ప్రముఖ విద్యాలయంలో ఓ విద్యార్థిని సోమవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది రైల్వే పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం బస్ డిపో రోడ్‌లోని మామిళ్ళ గూడెం ప్రాంతానికి చెందిన లక్ష్మీ నక్షత్ర (15) పదవ తరగతి విద్యనభ్యసిస్తుంది, పదిలోస్కూల్లో టాప్ ర్యాంకర్ చదువులో రాణిస్తూ మంచి ప్రతిభ ఉన్న విద్యార్థిని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తండ్రి నవీన్ బాబు మెడికల్ రిప్రజెంటివ్ తల్లి అనూరాధ గృహిణి అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందడంతో మృతదేహాన్ని రైలు పట్టాల నుంచి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డీఆర్వో సస్పెండ్

బూర్గంపాడు, ప్రభాతవార్త

రెవెన్యూ పట్టాల పేరుతో అటవీ భూముల్లో మొక్కలు నరకడానికి అనుమతులు ఇచ్చిన పాండురంగాపురం డీఆర్వోను తాత్కాలికంగా విధుల్లో నుంచి తొలగిస్తూ సీపీఎఫ్ భీమానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. పాండురంగాపురం సమీపంలో కృష్ణాసాగర్ కు చెందిన అటవీ భూములు ఉన్నాయి. వీటిల్లో పాండురంగాపురం రైతులు ఐదుగురు పట్టాలు ఉన్నాయని చూపించి మొక్కలు నరకడానికి డీఆర్వో జాహేదబేగంను అనుమతులు కోరారు. దీన్ని డీఆర్వో క్షేత్రస్థా యిల్లో విచారణ చేపట్టకుండా మొక్కలు నరక దానికి అనుమతులు ఇచ్చారు. దీంతో రైతులు సుమారు 15 ఎకరాల్లో మొక్కలు తొలగించారు. సమాచారం అందుకున్న ఎఫ్డిఓ దామోదర్ రెడ్డి క్షేత్రస్థాయిల్లో విచారణ చేపట్టి ఉన్నతాధి కారులకు నివేదికను పంపటంతో డీఆర్వోను విధుల్లో నుంచి తాత్కాలికంగా తొలగించాలని సీసీఎఫ్ ఆదేశాలు జారీ చేసింది.

## మెయిన్ సెంటర్లో సోనియమ్మ జన్మదిన వేడుకలు



**కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

కల్లూరు ప్రధాన సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ముఖ్య అతిధిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా భారీ కేక్‌ను కట్ చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఏనుగు సత్యంబాబు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధి అని, ఎమ్మెల్యే మట్టా రాగమయి ఎమ్మెల్యేగా పగ్గాలు చేపట్టి ఈ రోజుకు సంవత్సరం అవుతున్న శుభ తరుణంలో వారు బాణాసంచా కాల్చి సంబరాలు కూడా జరుపుకున్నారు. అందులో భాగంగా గత బీఆర్ఎస్ పాలకులు 10 సంవత్సరాల పాటు చేసింది ఏమీ లేదని, ప్రస్తుతం ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో సంవత్సరం కాకముందే అభివృద్ధి జరిగిందని ఆయన బీఆర్ఎస్ పార్టీని దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజ, పాపబత్తిని నగేష్, దారా రంగ, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, పరిమి భరత్, భాగం ప్రభాకర్ చౌదరి, యాసా శ్రీకాంత్, భూక్య శివకుమార్ నాయక్, పెద్దబోయిన శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, తోట సుబ్బారావు, బానోత్ చందు నాయక్, థరావత్ మోహన్ నాయక్, మోహన్‌రెడ్డి, లక్కినేని నరేష్, దామాల రాజు, ఏసురత్నం, నల్లగట్ల పుల్లయ్య, కంభం పాటి పుల్లాచారి, రాజబోయిన శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**

జాతీయ కాంగ్రెస్ నేత శ్రీమతి సోనియాగాంధీ జన్మద్నిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో విజయోత్సవ సభ నిర్వహించారు. మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ... 10 సంవత్సరాల కేసీఆర్ గారి నియంతృత్వ పాలనలో8 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రన్నీ అప్పులకుప్ప మార్చింది. అప్పుల కుప్ప గా మారిన రాష్టాన్ని అప్పగించి నప్పటికి .తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ గారి ఆకాంక్షల మేరకు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 పథకాలలో 5 పథకాలను విజయవంతగా అమలు చేసింది త్వరలో 6 వ పథకమైన ఇందిరమ్మ ఇండ్లను అర్హులు అయిన పేద ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది..రైతులకు.. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి.నాగ సీతరాములు,డాక్టర్ శంకర్ నాయక్, దేవి ప్రసన్న, రాజశేఖర్, మండే హన్మంతరావు, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సెలర్లు,మాజీ గ్రామ పంచాయతీ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్స్ పలకలు పంపిణీ

**దమ్మపేట ఏజెన్సీ,డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని రంగువారి గూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, పలకలను ముళ్ళపూడి వెంకటేశ్వర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు కొనకళ్ళ భద్రరావు, ధనపు శివ, చిలక కృష్ణ, ఎర్రపాటి పుల్లారావు, తంగేళ్ల విశ్వనాథ్,, మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కూసుమంచి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) :**

తెలంగాణ ప్రజల అరవై ఏండ్ల కల సాకారం చేసిన తల్లి సోనియాగాంధీ అని కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సోనియాగాంధీ జన్మదినవేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీంరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కల సాకారం చేసిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు దేవతతో సమానం అన్నారు. అలాంటి సోనియాగాంధీ నిండునూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కూసుమంచి మండలకేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం రైతులకు సన్నవడ్లకు క్వింటాకు రూ.500బోనస్ అందజేయడంపట్ల కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, రాష్ట్రమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన డాక్టర్ మట్టా దయానంద్

**కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త**



పట్టణంలో డాక్టర్ రాధాకృష్ణమూర్తి రోడ్డులో నివాసముంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు ఖమ్మంపాటి వెంకటేశ్వరరావు ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం ఆయన దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ, నాయకులు పాపబత్తిని నగేష్, తోటకూర శేషగిరిరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాసా శ్రీకాంత్, నల్లగట్ల కిషోర్, తక్కెళ్ళపాటి ప్రసాద్, మట్టా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్లను సందర్శించిన సేఫ్టీ బృందాలు

**రుద్రంపూర్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 55వ అన్యువల్ సేఫ్టీ ఫ్లోర్ నైట్ 2023 కొత్తగూడెం ఏరియా పెనుబల్లిలో ఉన్న 37 మెగావాట్లు సోలార్ ప్లాంట్, రామవరం పరిధిలో ఉన్న 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఆన్యువల్ సేఫ్టీ టీం మెంబర్లు, సేఫ్టీ ఇన్‌స్పెక్షన్ టీం సభ్యుల కన్వీనర్, జీఎం ఈఅండ్ఎం ఫిట్జ్‌రాల్డ్ జేసురత్నం, ఏజీఎం ఈఅండ్ఎం రాజీవ్‌కుమార్, ఎస్ఈ నటరాజప్రసాద్, డీవైఎస్ఈ రాకేష్, సత్యనారాయణ, సదానందంతో పాటు ఏరియా ఇంజనీర్ సూర్యనా రాయణ రాజు, సోలార్‌ప్లాంట్ ఇంచార్జి బోడా శంకర్, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, వర్క్‌షాప్ ఇంజనీర్ అనీల్, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్‌పాషా, ఏఐటీయూసీ నుంచి మధుకృష్ణలు పాల్గొన్నారు. 37, 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు సంబంధించిన పవర్ జనరేషన్ గురించి అడిగి తెలుసుకొనిఅనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతీ పనికి ఎస్‌వోపీ, ఎస్ఎంపీ వాడటం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఇంచార్జి భాను ప్రకాష్, ఆంజనేయులు, నిఖిల్, కిషోర్, టెక్నీషియన్స్ రమణ, శివరాం, సాయి, కిరణ్, కనకరావు, విలియం, శేఖర్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి వ్యక్తి మృతి

**తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

తల్లాడ ఎస్సీ కాలనీకు చెందిన తడికమళ్ళ వెంకటేశ్వర్లు (60) చెరువులో పడి మృతిచెందాడు. గత మూడు రోజుల నుండి ఇంట్లో కనిపించకుండా వెళ్ళిన వెంకటేశ్వర్లు సోమవారం సమీపంలోని చెరువులో శవమై తేలడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై బి. కొండలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

## ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి



**కూసుమంచి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ సిబ్బంది ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా సర్వే చేపట్టి నివేదిక అందజేయాలని మండలపరిషత్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నూతనంగా యాప్‌ను ఏర్పాటు చేసిందని, ఆయాప్‌లో వివరాలు నమోదు చేయాలని జీళ్లచెరువులో సూచించారు. మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న సర్వే విధానంను ఎంపీడీవో, ఎంపీవో రాంచందర్‌రావు, స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడారు. లబ్ధిదారులు సర్వే అధికారులు వచ్చినప్పుడు పూర్తి వివరాలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


**NOTICE**

**NOTICEIN THE COURT OF THE II ADDL DISTRICT AND SESSIONS JUDGE**

Medchal Malkajgir District At Medchal.

**IA. No.1359 of 2019INO.S.No. 69 OF 23**

BETWEEN

P.Bhanu Kumar — Petitioner/Defendant No. 3

AND

M.Shivaji and others — Respondents/Plaintiffs/Defendants

TO:

K.S.N.Murthy S/o Ramaiah Aged: about 84 years R/o H.No. 8-2-222/A, Mathuranagar, Hyderabad.

N. Malleswari w/o N.Srinivasa Rao, age about 56 years, Occ: Business, R/o Plot Nos. 4 & 5, Road No.1, Film Nagar,Hyderabad 500 096.

U.V.Chowdary, S/o U.Jogeswara Rao, Age about 40 years Occ: Business, R/o LIG – 162/D,HUDA Mayuri Nagar, Hyderabad.

Naktha Real Estate Private Limited Rep by its authorized signatory Devella Shiva Shanker S/o Shankarappa, age about 57 years, Occ: Employee, R/o of Flat No. G-6, Plot Nos. 23/24, Orange Homes, Bachupally village and Mandal, Medchal Malkajgiri , Telangana 500 090.

Delight Avenues Private Limited having its registered office at Plot No. 89, Aishwarya, 3rd Floor,Sagar Society, Road No.2, Banjara Hills, Hyderabad -500 034 rep by its Authorised Signatory Kilari Murali, S/o Hanumanth Rao, age about 39 years, Occ Employee, R/o H.No. 6-127, Keswapuram Village, Muddunurum Khammam, Telangana 507167.

Kolan Yadi Reddy S/o Late K.Tulasi Reddy, age about 62 years, occ:Business, R/o H.No. 1-13/3, Nizampet Village,Bachupally Mandal, Medchal-Malkajgiri District, Telangana.

Vemulapalli Purna Chandar Rao, S/o Krishna Murthy age about 82 years, R/o D.No. 2-21-A, Unikili Village, Mandavalli Mandal, Krishna District.

Vemulapalli Srinivasa Rao , S/o V.Purna Chandar Rao, age about 46 years, R/o D.No. 2-21-A, Unikili Village,Mandavalli Mandal, Krishna District.

Vemulapalli Venkata Krishna Rao, S/o V.Purna Chandar Rao, age about 45 years, R/o. D.No. 2-21-A, Unikili Village,Mandavalli Mandal, Krishna District

Vemulapalli Narendar Rao, S/o Krishna Murthy, age about 77 years, R/o D.No. 59A-2-1-4/1, Shirdi Nagar, Patamata, Vijayawada.

Vemulapalli Venkata Ravi Kumar, S/o Narendara Rao, age about 56 years, R/o H.No. 249/6, ICF Colony, North ICF, Chennai – 600 038, Tamil Nadu.

Vemulapalli Venkata Ratna Kumar, S/o Narendara Rao, age about 47 years, R/o D.No. 59A-2-1-4/1, Shirdi Nagar, Patamata, Vijayawada.

Vemulapalli Raja Rao, S/o Krishna Murthy, age about 65years,R/o D.No.2-21-A, Unikili Village,Mandavalli Mandal, Krishna District.

Vemulapalli Phani Krishna, S/o V.Raja Rao age about 40years,R/o D.No.2-21-A, Unikili Village,Mandavalli Mandal, Krishna District.

Vemulapalli Gandhi, S/o Krishna Murthy, age about 70 years, R/o D.No. 3-189, Pedagonnuru Village, Mudinepalli Mandal, Krishna District.

Respondents Nos. 3,9,10,12 to 23

Take notice that the above IA is filed by the Petitioner and the same is posted for your notice, Counter if any and disposal on 20-12-2024. Therefore you are required to appear on 20-12-2024 at 10.30 AM in the above designated court either in person or through an Advocate duly instructed, and in default, the matter will be heard and decided in your absence.

**[BY ORDER OF THE HON'BLE COURT]**

**G. Suvarna Kumari** Advocate

Sri Sai towers, Hydernagar KukatpallyHyderabad 500 085

Date: 09-12-2024

Hyderabad.




# ఇండ్ల నిర్మాణం నాసిరకం

**-ఎమ్మెల్యే ఉన్నత అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూములను పరిశీలించాలి**

**-గ్రామసభల ద్వారా లబ్దిదారుల ఎంపిక జరగాలి**

**-సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఐ(ఎం) బృందంభద్రాచలండబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో అవినీతి రాజ్యమేలుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారని నిర్మాణాలు పూర్తి కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీ సిద్ధం చేయడం సరైనది కాదని గ్రామసభ ద్వారా నిజమైన లబ్దిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ సి కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాత్రికేయ బృందంతో కలిసి పరిశీలించిన పార్టీ బృందం నాసిరకంతో ఇండ్లు నిర్మించిన ఫలితంగా పగుళ్లకు గురై బీటలు వారిన గోడలను, కుంగిపోయిన ఫ్లోర్లను మీడియాకి చూపించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కరెంటు మీటర్లు గాని బోరు గాని లేవని ఇవి గతంలోనే చోరీకి గురి అయినాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని నీళ్లు లేక కరెంటు లేకుండా లబ్దిదారులు ఎలా ఉంటారని ప్రశ్నించారు. 110 ఇళ్లు పూర్తి అయిన వెంటనే లబ్దిదారుల ఎంపిక కూడా పూర్తయిందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని పంచాయతీ పరిధిలో గ్రామసభ పెట్టి లబ్దిదారులు ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం నాశరకం లబ్దిదారులు ఎంపికలు అవితీమయం స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లో జరుగుతున్న ఈ అవినీతి అక్రమాలపై సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అదేవిధంగా 2017 వ సంవత్సరంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య హయాంలో ఇచ్చిన 250 ఇండ్లకు నేటికీ అధికారులు లబ్దిదారుల పేరు మీద పట్టాలు ఇవ్వలేదని వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఉస్సెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, ఎన్ నాగరాజు ధనకొండ రాఘవయ్య , ఎస్.అజయ్ కుమార్, ఘాట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు, మాజీ వార్డ్ మెంబర్ మడెం లక్ష్మీ, స్థానిక నాయకులు కుంజా విజయ,సున్నం ప్రవీణ్ ,సాగరిక పాల్గొన్నారు.

## వసతి గృహంలోని విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ

**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన దుమ్ముగూడెం తహసిల్దార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్సీ వసతి గృహాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ సోమవారం సాయంత్రం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గత కొన్ని రోజుల క్రితం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ సందర్శించి తనిఖీలు నిర్వహించగా కొన్ని లోపాలను గుర్తించారు. హస్టల్‌లో స్టోర్ రూమ్, కిచెన్, డార్మెటరీ రూమ్, మెస్ డోర్లు, కిటికీలు, వెంటిలేటర్లను దుమ్ముగూడెం తహసిల్దార్ ఆధ్వర్యంలో రిపేర్లు చేయించి వసతి గృహానికి రంగులు వేయించారు. సోమవారం సాయంత్రం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు స్వేటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హస్టల్‌లోని విద్యార్థులతో కలిసి తహసిల్దార్ భోజనం చేశారు. వసతి గృహం ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుని విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి సౌకర్యాన్ని కల్పించాలని, హస్టల్ వార్డెన్‌కు సూచించారు.

## ఆదర్శ రాజకీయ దిగ్గజం సోనియమ్మ

**-తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

**-భద్రాచలంలో ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుక**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, తెలంగాణ అభివృద్ధికి బంగారు బాటలు వేసి, దేశంలోనే ఆదర్శ రాజకీయ దిగ్గజంగా సోనియా గాంధీ చరిత్రలో నిలిచిపోయారని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సోమవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగినసోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ...భారతదే దేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవను గుర్తు చేశారు. సోనియా గాంధీ భావజాలాలను వివరించారు. ప్రధానమంత్రి పదవిని సైతం విడిచిపెట్టిన వైనాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తూ ఎన్ని ఆటంకాలు,ఎంత నష్టం జరిగిన మాట ప్రకారం నిలిచిన కాంగ్రెస్ దిగ్గజం సోనియమ్మని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని క్రమశిక్షణతో ముందుకు నడుపుతూ సోనియమ్మ దిక్సూచిలా నిలిచిందన్నారు. భారతదేశాన్ని అగ్రదేశాల సరసన చేర్చటంలో సోనియమ్మ చూపిన చొరవ దేశ ప్రజలందరూ మర్చిపోలేరని తెలిపారు. దేశంలో భవిష్యత్తు కాంగ్రెస్ దేనిని, ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో లాగా,మళ్లీ దేశవ్యాప్తంగా చూస్తామన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో త్వరలో జరిగే గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్ని స్థానాలను గెలుచుకుంటుందని, కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆయన జోష్యం చెప్పారు. కష్టపడిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్‌కి క్రీడాకారుడు మోడెం వంశి ఎంపిక

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



డిసెంబర్ 16 నుంచి 19 వరకు న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ( ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్) మోడెం వంశీ ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీ.వీ. రామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జివి రామిరెడ్డి మాట్లాడుతూ, గతంలో మోడెం వంశీ మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మరియు సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాలు సాధించడమే కాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను కూడా గెలుచుకోవడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) పట్టణంలోని పలు క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.

## దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డి సోమవారం దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని బుర్రవేముల, రేగుబల్లి గ్రామాల్లో దివ్యాంగులను కలిసి దుస్తులు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డింగి కన్నారెడ్డి, శిరపు శివారెడ్డి. నరేంద్ర, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## లవణ్ చంద్ర మరణం పట్ల సిపియం సంతాపం

చర్ల, ప్రభాతవార్త :



సీపీయం చర్ల మండల నాయకుడు బందెల చంటి కుమారుడు లవణ్‌చంద్ర మరణించడంతో సీపీయం పార్టీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. సిపియం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కె బహ్మాచారి, కారంపుల్లయ్య,జిల్లా కవిటి సభ్యులు రేపాకుల శ్రీనివాస్,గడ్డం స్వామి, చంద్రయ్య, మండల కార్యదర్శి మచ్చా రామారావు తదితరులు లవణ్ చంద్ర భౌతికదేహంపై పూలమాలలు వేసినివాళ్ళు అర్పించారు.చేతికివచ్చిన కుమారుడి మరణంతో తీవ్రవిషాదంలో వున్న చంటి కుటుంబాన్ని పార్టీనాయకత్వం ఓదార్చి ధైర్యం చెప్పారు.యువత భావోద్వేగాలకు లోనై ప్రాణాలు కోల్పోతున్నారని సిపియం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు.చిన్నచిన్న సమయ్యలకు కృంగిపోయి మానసిక దృఢత్వం కోల్పోయి ప్రాణాలు తీసుకుంటున్నారని అన్నారు.కని పెంచి పెద్దచేసిన కుంటుబానికి తీరని శోకం విగుల్చుతున్న పరిస్థితులపై సిపియం ఆందోళన వెలుబుచ్చింది.బందెల లవణ్ చంద్ర మరణంపట్ల వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు,యాసా నరేష్ ,రాజేశ్వరి,సిపియం మండలనాయకులు కారం నరేష్ సమ్మక్క ,నవీన్ హరినాగ, వర్మ, బాలాజి,శ్యామలచంద్రం, సీఐటీయూ మండలకన్వీనర్ రధాకుమారి,మణుగూరు మండల సిపియం నాయకులు కొడిశాల రాములు, సత్రంపల్లి సాంబశివరావు నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా తెల్లం హరికృష్ణ, నటరాజస్వామి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులను డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య నియమించారు. ఉపాధ్యక్షులుగా తెల్లం హరికృష్ణ, నటరాజస్వామిలను నియమిస్తూ నియామకపత్రం జారీ చేశారు. జనరల్ సెక్రటరిగా శ్రీధర్‌గడ్డ వెంకటేశ్వర్లును ఆయన నియమించారు. భద్రాచలంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఈ నియామకపత్రాన్ని వారికి అందించారు. దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పొదెం వీరయ్య వారికి తెలిపారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకులను పలువురు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో (ఆర్‌వీఎం) 2011-12 నిధులు క్రింద రావికంపాడు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు అదనపు గదులు నిర్మాణం పూర్తి అయిన నేటి వరకు బిల్లులు జమకాలేదని కాంట్రాక్టర్ భూపతి శ్రీనివాసరావు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పిఓ ఐటీడీఏకు ఎండార్స్ చేయడం జరిగింది..సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో నివాసం ఉంటున్న బానోతు విజయ కుమారి వేపల గడ్డ గ్రామంలోని సర్వే నెంబర్ 446 లో 16 గుంటలు మరియు 447 లో 22 గుంటల భూమి వారసత్వంగా తమకు వచ్చిందని, అట్టి భూమికి పట్టా మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు





చర్యల నిమిత్తం ఈ సెక్షన్ సూపరిడెంట్ కు ఎండార్స్ చేశారు.. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో నివాసం ఉంటున్న లీలావతి గేదెల పెంపకం చేసుకుంటూ జీవనోపాధి కోసం పాల వ్యాపారం చేసుకుంటున్నామని,గేదెల పెంపకం కోసం కాళీ ఫ్లాట్లో అద్దె చెల్లించి, ఫెన్సింగ్ మరియు షెడ్డు నిర్మించి శుభ్రత పాటిస్తూ పెంపకం చేపడుతున్నామని కానీ ఎదురుగా నివాసముంటున్న వారు ఉద్దేశపూర్వకంగా తమపై పాల్వంచ మున్సిపాలిటీలో ఫిర్యాదు చేశారని దానికి పాల్వంచ మున్సిపల్ అధికారులు వచ్చి షెడ్ తొలగించవలసిందిగా ఆదేశాలు చేసినందుకు మా జీవనోపాధి కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేయడం జరిగింది. పాల్వంచ మండలం, కొత్త సూరారం గ్రామంలో నివాసం ఉంటున్న భూక్య కళ్యాణ్ సూరారం, పాండురంగపురం రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో మీసేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వలన, ఈ రెవెన్యూ గ్రామపంచాయతీలు పాల్వంచ మండల కేంద్రానికి దూరంగా ఉండటం వలన ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, నూతన మీ సేవ కేంద్రం మంజూరు చేసినచో ఈ రెవెన్యూ గ్రామపంచాయతీల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈడీఎం కు ఎండార్స్ చేశారు.. ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామంలో నివాసం ఉంటున్న ముక్తి కొమరయ్య నెల వయసు గల తన కుమారుడికి ఆరోగ్యం బాగోలేక అర్ధరాత్రి రోళ్లగడ్డ గ్రామం నుండి ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ నైట్ డ్యూటీ డాక్టర్స్ అందుబాటులో లేక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కనీసం చూడకుండానే బయటకు పంపించారు. మాకు వాహనం లేదు బస్సులు నడిచే వరకు ఇక్కడే ఉంటాము అన్నా కానీ వినిపించుకోకుండా బయటకు పంపించారని, కావున నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్య శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సౌర విద్యుత్ ప్లాంట్లకు ఒకే సారి 5 కేటగిరిలలో అవార్డులు

**- అవార్డును అందుకున్న డైరెక్టర్ సత్యనారాయణరావు**

*కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో సౌర విద్యుత్ ప్లాంట్ ల నిర్వహణ, నిర్మాణం, నెట్ జీరో పాజిటివ్ కంపెనీగా తీసుకునే చర్యలపై సింగరేణి సంస్థ ఒకే సారి 5 కేటగిలలో అవార్డులను అందుకుంది.సూర్యకాన్ హైదరాబాద్ వేదికగా ఈ నెల 5 వ తారీఖున జరిగిన "తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ వార్షిక సౌర అవార్డుల సమావేశం లో " సింగరేణి సంస్థ డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు, జిఎం(సోలార్) జి.ఎస్.జానకి రామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ఫాస్టెస్ట్



డికార్బనైజింగ్ సీ అండ్ ఐ కోల్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ (పీఎస్‌యూ) బెస్టివ్ సౌర విద్యుత్ ప్లాంట్ల వేగవంతమైన అభివృద్ధికి, బిజినెస్ లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డు, సౌర ఇంజినీరింగ్ టీమ్ ఆఫ్ ది ఇయర్: బెస్ట్ కార్పొరేట్ నెట్ జీరో స్ట్రాటజీ, ప్రాజెక్ట్ ఇన్నోవేషన్ ఆఫ్ ది ఇయర్ 5ఎండబ్ల్యూ ఫ్లోటింగ్ సౌర ప్లాంట్ (ఇంజినీరింగ్, డిజైన్ కన్స్ట్రక్షన్ విభాగంలో), బెస్ట్ పెర్ఫార్మింగ్ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్ ఎస్‌సీసీఎల్ 10 మెగావాట్స్ భూపాలపల్లి సౌర ప్లాంట్ విభాగాల్లో ఈ అవార్డుకు లభించాయి. ఈ అవార్డుల కార్యక్రమం లో సంస్థ డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ సత్యనారాయణ రావు సింగరేణి సంస్థ సింగరేణి సంస్థ డ్రైవర్సిఫికేషన్ చేసి విధానం, నెట్ జీరో పాజిటీవ్ కంపెనీగా మారేందుకు తీసుకుంటున్న చర్యలపై, సౌర విద్యుత్, పరిశ్రమలోని సవాళ్లను అదిగమించి ఎస్‌సీసీఎల్ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసే విధానం గురించి వివరించారు. ఒకే సారి 5 అవార్డులను పొందిన మొట్ట మొదటి ప్రభుత్వ సంస్థ గా సింగరేణి సంస్థ ఈ ఘనత సాదించినది అని డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు గారు పేర్కొన్నారు.

# 'నూకల' ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో "ప్రజా పాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు" ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైసింగ్ లోగో వున్న ప్లకార్డులు కార్యకర్తలు, నాయకులు చేతపట్టుకొని విజయోత్సవ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, తెలంగాణ రైజింగ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ... తెలంగాణ సాధన శ్రీమతి





సోనియా గాంధీ వల్లే సాధ్యపడిందని, ఆమె ఇచ్చిన తెలంగాణ ను అప్పుల పాలు చేసి యువతకు ఉద్యోగాలు లేకుండా చేసిన కెసిఆర్ ను కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి నాయకత్వం లో గద్దె దించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేసి ఇందిరమ్మ పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష, కాల్వ భాస్కర్, బద్ది కిషోర్, దొప్పలపూడి సురేష్ బాబు, బానోత్ రాము నాయక్, కొమర్రాజు విజయ్, ,పట్టణ ఓబీసీ అధ్యక్షులు చారి, రూర ల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, బాలు నాయక్, శనగ రాంచందర్, సాంబయ్య, మైనారిటీ అధ్యక్షులు ఖాజా మియా,చాంద్, అబ్దుల్లా ముజీబ్, జానీ మియా హెచ్చు మధు, ఓలపల్లి రాంబాబు, సదా శివ, ఆవుల మధు,రామకృష్ణ రెడ్డి, రూరల్ కాంగ్రెస్ నాయకులు భూక్య గిరి ప్రసాద్, గంధం నరసింహ రావు,నూకల సతీష్, రాము,వేమా రాంబాబు,రఫీ,చారి పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



*జూలూరుపాడు, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

ఏఐసీసీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు సోనియా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి లు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పోరాటం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష లను నెరవేర్చి తెలంగాణ ప్రజల కలల సహకారం చేసిన గొప్ప నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ అని కొనియాడారు తెలంగాణ రాష్ట్రంతో రాష్ట్ర ప్రజలతో ఆమెకు విడదీయలేని అను బంధం ఉందన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగుతున్నదని సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతన్నలను రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు సోనియా జన్మదినం తెలంగాణ ప్రజలకు పండుగ రోజు అని అటువంటి నాయకురాలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఎంతైనా ఉందన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ లకావత్తు లచ్చు నాయక్ గోపు రామకృష్ణ వేల్పుల నరసింహారావు చౌడం నరసింహారావు పోతురాజు నాగరాజు గుగులోతు ప్రియాంక ధరావత్ రోజా తోట శ్రీనివాసరావు రామిశెట్టి నాగేశ్వరరావు గుగులోతు రాంబాబు మద్దిశెట్టి వంశీ భూక్య ఆమృనాయక్ మాడుగుల నాగరాజు షేక్ మహబూబ్ కోటా కుమార్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునికి ఘనంగా సన్మానం



*జూలూరుపాడు, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన పాపకొల్లు గ్రామానికి చెందిన నవీన్ రాథోడ్ ను సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ లు పూలమాలల శాలువలతో ఘనంగా సన్మానించారు ఇండియన్ యూత్ కాంగ్రెస్ గత ఆగస్టు నెలలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పోటీ చేసిన నవీన్ రాథోడ్ 1983 ఓట్ల మెజార్టీతో జిల్లా ఉపాధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల సంబరాలు జరుపుకున్నారు సేవాదళ్ జిల్లా కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు దుద్దుకూరు మధుసూదన్ రావు పలువురు నాయకులు కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# గిరిజన కాంట్రాక్టర్లకు యాష్‌పాండ్ తక్షణమే అగ్రిమెంట్ చేయాలి...

**- విలేఖరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు**

*పాల్వంచ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:* కేటీపీఎస్ నుంచి వచ్చే బూడిదతో ఇబ్బందులు పడుతున్న ప్రభావిత ప్రాంతాల్లోని గిరిజన యువకులకు బూడిద తరలించే కాంట్రాక్టును ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే అగ్రిమెంట్ చేయాలని బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పాల్వంచ లోని ప్రెస్ క్లబ్ లో బీజేపీ పార్టీ గిరిజన కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు... కేటీపీఎస్ విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం నుండి వచ్చే వేస్ట్ బూడిద (పాండ్ యాష్) తరలింపు చేసుకుంటు అనేక సంవత్సరాలుగా కేటీపీఎస్ చుట్టు వున్న కాలుష్య ప్రభావిత ప్రాంతాలు అయిన కరకవాగు, పునుకుల, పుల్లాయిగూడెం, సూరారం గ్రామాలకు చెందిన కొందరు జీవనం కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఈ క్రమంలో ప్రభావిత గ్రామాలు పూర్తిగా 1/70 యాక్ట్ పరిధిలో ఉండటం తో ప్రభావిత గ్రామాలకు చెందిన పాండ్ యాష్ గిరిజన కాంట్రాక్టర్లు కేవలం పాండ్ యాష్ తరలింపు పనులు గిరిజన కాంట్రాక్టర్లకు కేటాయించాలని 2023 వ సంవత్సరంలో డబ్ల్యూపీ 11261/2023 న రాష్ట్ర హై కోర్టు లో ముగ్గురు కేసు వెయ్యడం జరిగినది అని అట్టి విషయం లో రాష్ట్ర హై కోర్టు తేదీ 04.04.2024 న ప్రభావిత గిరిజనులకే




పాండ్ యాష్ పనులు కేటాయించాలని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఆ తీర్పు లో భాగంగా ఐటీడీఏ పీవో చే ప్రభావిత గ్రామాల్లోని అర్హులను ఎంపిక చెయ్యాలి ఆవిధంగా 39 మందిని శివీ గారు ఎంపిక చేసినారు అని అన్నారు. ఆ తీర్పుకు అనుకూలంగా జెన్కో యాజమాన్యం కేసు వేసిన ముగ్గురికీ పాండ్ యాష్ పనులు వెంటనే కేటాయించింది అని అన్నారు. అదే విధంగా ప్రభావిత గ్రామాలకు చెందిన 13 మంది గిరిజన కాంట్రాక్టర్లు రాష్ట్ర హై కోర్టు లో నెల క్రితం డబ్ల్యూపీ 32042/2024 కేసు వెయ్యడం జరిగినది ఈ కేసులో కూడ గత కేసులాగే ప్రభావిత గ్రామాల్లోని అర్హులైన గిరిజన కాంట్రాక్టర్లకు పాండ్ యాష్ పనులు కేటాయించాలని తేదీ 18.11.2024 న హై కోర్టు తీర్పు ఇచ్చినది అన్నారు. కానీ జెన్కో యాజమాన్యం ఈ జిల్లా కి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక మంత్రి ఈ విషయం లో జోక్యం చేసుకొని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం తీర్పు ఇచ్చిన సరే వారికీ అనుమతులు ఇవ్వకుండా అవుతున్నారు అని అన్నారు. కేవలం అధికార పార్టీ వద్దకు కాంట్రాక్టర్లు పోయి మాట్లాడటం లేదని జెన్కో యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి కోర్టు ఆర్డర్ ను కుడా పక్కన పెట్టి



గిరిజన కాంట్రాక్టర్లను వేధిస్తున్నారు అని అన్నారు. అర్హులైన గిరిజన కాంట్రాక్టర్లు కోర్టు ఆర్డర్ వచ్చిన దానిలో ఉన్న వారు ఒక్కొక్కరు 86 వేల రూపాయలు జెన్కో యాజమాన్యంకు డిడి లు కూడ కట్టినారు కానీ కేవలం అధికార పార్టీ కి చెందిన మంత్రి మరియు శాసన సభ్యుల బినామీ ల కోసం మిగిలిన వారికీ కోర్టు ఆర్డర్ ఉన్న పాండ్ యాష్ తరలింపుకు జెన్కో యాజమాన్యం అనుమతులు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని అన్నారు. ఇప్పుడికైనా జెన్కో యాజమాన్యం అర్హులై, హై కోర్టు ఆర్డర్ లో ఉన్న వారికీ తక్షణం పాండ్ యాష్ తరలింపుకు అనుమతులు ఇవ్వాలని, లేని యడల గిరిజన కాంట్రాక్టర్ల తరుపున బీజేపీ పోరాటం చేస్తుందని అవసరమైతే కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, ధరావత్ నరేష్, భట్టు అశోక్ (యాష్ కాంట్రాక్టర్), భట్టు శ్రీకాంత్(యాష్ కాంట్రాక్టర్), భట్టు రాము (యాష్ కాంట్రాక్టర్), భట్టు వీరు (యాష్ కాంట్రాక్టర్ )కిట్టు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణా ప్రజల ఆరాధ్య దేవత సోనియా గాంధీ

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణా ప్రజల ఆరాధ్య దేవత అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ మాజీ చైర్మన్, ఎంపీ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సోనియా ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా అధికారం కోల్పోతామని తెలిసి కూడా ధైర్యంగా తెలంగాణా ప్రకటించిన వీర వనిత సోనియా అని కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో నడుస్తున్న కాంగ్రెస్ నేతలు



రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లకు యావత్ భారతములోని కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయని కొత్వాల అన్నారు. సోనియా ఆశీస్సులతో తెలంగాణాలో పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేసి, సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, బరిపటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, కాల్వ భాస్కరరావు,



బాలినేని నాగేశ్వరరావు, దొప్పలపూడి సురేష్ బాబు, బాలూ నాయక్, కాపర్తి వెంకటాచారి, వెంకటేశ్వర్లు, పైడిపల్లి మనోహర్, మాలోత్ కోటి నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, నల్లమల్ల సత్యం, వాసుమల్ల సుందర్ రావు, ఏలూరు రామారావు, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్, బాషా, పులి సత్యనారాయణ, శనగా రామచందర్, పాకలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీను, కటుకూరి శేఖర్, అశోక్, బండి నాగరాజు, భూక్యా గిరి ప్రసాద్, భుశెట్టి సాంబయ్య, తెల్లం మహేష్, జర్పుల లింగ్య నాయక్, వి సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతలు

*జూలూరుపాడు, - ప్రభాతవార్త:* టీబీఎస్ఎఫ్ తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహిం చారు జ స్థానిక జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో సుమారు 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ టెస్టులో జూలూరుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి నంద్రు నిశాంత్ ప్రథమ బహుమతి సెకండ్ ప్రైస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాప కొల్లు విద్యార్థిని పి జోష్న సాధించడం జరిగింది తెలుగు మీడియం భాగములో జూలూరుపాడు విద్యార్థిని ఎం రోహిత మొదటి బహుమతి రెండో బహుమతి పాప కొల్లు స్కూల్ విద్యార్థిని డి గౌరీ ద్వితీయ సాధించడం జరిగింది ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 18వ తారీఖున జిల్లా స్థాయిలో జరగబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు అర్హత పొందారు

వీరందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందిం చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గతంలో జరిగినటువంటి చెకుముకి టాలెంట్ టెస్ట్ మ్యాథ్స్ ఫోరం నిర్వహించినటువంటి మ్యాచ్ టాలెంట్ టెస్ట్ అన్ని రకాల మండల స్థాయి కాంపిటీటివ్ ఎగ్జామినేషన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ప్రతిభను చాటుతున్నారు

ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు వీరిని అభినందించి విద్యలో ముందంజ ఉండాలని పిల్లలను పిల్లలకు సూచించారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## కస్తూరిబా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి



*చంద్రగొండ ప్రభాతవార్త*

మండలంలోని కస్తూరిబా స్కూల్స్ లో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కర్స్ ని పర్మినెంట్ చేయాలని ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసినారు అనంతరం యూనియన్ గౌరవ నాయకులు ఎస్కే ఉమర్ మాట్లాడుతూ కస్తూరిబా వర్కర్స్ ఎన్నో సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారని కనీసం ప్రభుత్వాలు మారిన వారి బ్రతుకులు మారడం లేదని వారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీ అధికారంలోకి వస్తే కనీసం 26000 లేదా పర్మినెంట్ చేస్తామన్న హామీని ఇంతవరకు అమలు చేయడం లేదని ఎస్పిఒ ఆఫీసులో ప్రగతి భవన్ ఆఫీసులో మంత్రులకు అనేక వినతి పత్రాలు ఇచ్చారని ఆందోళన కార్యక్రమాలు చేశారని ఫలితం లేదని వారు అన్నారు అందుకే ఈ నెల 9న జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కస్తూరిబా వర్కర్స్ కు కనీస వేతనం 26 000 ఇవ్వాలన్న డిమాండ్ ను తీర్మాన రూపంలో చేయాలని వారు కోరారు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణలు సీఎంకు మెయిల్ ఉద్యమాలు చలో హైదరాబాదు లాంటి కార్యక్రమాలు తీసుకుంటున్నామని వారు అన్నారు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కస్తూరిబా వర్కర్స్ వారికి మద్దతుగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ఐ ఎఫ్ టి యు నాయకులు వరుకూటి వెంకటరావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రాయపూర్‌లో 4వ సీపీఆర్ఎంఎస్ కోలిండియా బోర్డాఫ్ ట్రస్టీల సమావేశం



*కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:* సోమవారం రాయపూర్‌లో 4వ సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ కోల్ ఇండియా బోర్డాఫ్ ట్రస్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ బీఎంఎస్ తరపున సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యుడు మాధవనాయక్ పాల్గొని బోర్డాఫ్ ట్రస్టీలు తీసుకున్న నిర్ణయాలను వివరించారు. సీపీఆర్ఎంఎస్ మాడిఫైడ్ స్కీంలో ఇంత వరకు సభ్యులు కాని వారికి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు స్కీంలో రూ.60 వేలు కట్టి చేరేందుకు మరోసారి అవకాశం కల్పించారని అన్నారు. పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఈ స్కీంలో సభ్యులు కాని వారు సగం డబ్బులు చెల్లించి ఐదు లక్షల స్కీంలో ఉన్న వారు మిగతా డబ్బులు కట్టి రూ.8 లక్షల స్కీంలో సభ్యత్వం తీసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదే విధంగా ట్రస్టు బోర్డును దీర్ఘకాలికంగా స్థిరగా కొనసాగించేందుకు ఆర్థిక పరమైనటువంటి అంశాలపై సుధీర్ఘంగా చర్చించి తదుపరి జరిగే మీటింగ్‌లో తగిన నిర్ణయం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం జరిగింది. ఎం ప్యానల్ లేని చోట వైద్యం చేయించుకుంటే అట్టి వారికి టారీఫ్ ప్రకారం రీయంబర్స్‌మెంట్ చేసేందుకు నిర్ణయం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ట్రస్టు బోర్డు చైర్మన్ వినయ్ రంజన్, డైరెక్టర్లు ముఖేష్ అగర్వాల్, కేశవరావు, హెచ్ఎం మిశ్రా, గౌతమ్ బెనర్జీలు పాల్గొన్నారని మాధవ్‌నాయక్ వెల్లడించారు.

# రైతులందరికి రుణమాఫీ చేయాలి

ఎర్రుపాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రూ.రెండులక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా నేటికి రైతులందరికి రుణమాఫీ చేయలేదని, షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని కోరారు. సీపీఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి నిరసన తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ మన్నె ఉషశారదాకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అయ్యవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పది



గ్రామపంచాయతీల పరిధిలోగల 12 గ్రామాలకు విస్తరించి ఉందని తెలిపారు. సొసైటీలో 1056మంది రైతులకుగానూ 5,75,95,362రూపాయలు రైతులు రుణం పొంది ఉన్నారని, మొదటి విడతలో రుణం పొంది ఉన్న రైతులకు రూ.99,50,739రూపాయలు అసలుతోపాటు వడ్డీ 5,03,793రూపాయలు వడ్డీ కాగా రైతుల ఖాతాల్లో వడ్డీ మాత్రమే జమ చేశారని తెలిపారు. రెండో విడతలో సొసైటీ పరిధిలోగల 1056మంది రైతులకుగానూ 50శాతం మంది రైతులు మాత్రమే రుణమాఫీ పొందారన్నారు. పూర్తిగా రైతులందరికి రుణమాఫీ కాలేదని అధికారులను ప్రశ్నిస్తే సాంకేతిక లోపం వలన రైతులకు వడ్డీ మాత్రమే జమ అయిందని తెలిపారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకొని వెళ్లగా లోపాలను సరిచేసి రైతులందరికి రుణమాఫీ అందేలా చూస్తామని చెప్పినా నేటికీ రుణమాఫీ పొందని రైతులకు న్యాయం జరగలేదని విమర్శించారు. సొసైటీ పరిధిలో రుణం పొందని రైతులకు రుణమాఫీ వెంటనే అందేలాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా, మండలస్థాయిలో రుణమాఫీ అందని రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, దూదిగం బసవయ్య, నూతక్కి అప్పారావు, కోటి సుబ్బారెడ్డి, షేక్.మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ుమధిర డిసెంబర్ 9 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఎంపీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కేశవ్ భవన్లో ఆ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు, మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో, ఇక్కడ ప్రజలతో సోనియాగాంధీది విడదీయలేని అనుబంధం అన్నారు. 60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, మన దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప



నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. ఇక సోనియాగాంధీ జన్మదినము తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు యూత్ అధ్యక్షులు తుమటి నవీన్ రెడ్డి అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నిడమానూరి వంశీ కృష్ణ, బొమ్మ కంటి హరిబాబు కోరంపల్లి చంటి బాణావత్ వెంకట రమణా నాయక్ ఆదూరి శ్రీను.. ్ధ ఫయాజ్ షేక్ బాజీ షేక్ జహంగీర్.. బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, కోట నాగరాజు, బండారి నరసింహారావు, మోదుగబాబు, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

మధిర డిసెంబర్ 9 ప్రభాతవార్త

ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై ప్రభుత్వాలు ఇచ్చిన హామీల నెరవేర్చేందుకు ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మకమైన పాత్రను సిపిఎం పార్టీ నిర్వహించనున్నదని ఆ పార్టీ మధుర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం బోడెపూడి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. రైతన్ననికి రైతాంగానికి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీని చెల్లించాలని, ఇందిరమ్మ గృహాల కేటాయింపులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతాంగానికి



ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని, 200 రోజుల పని దినాలను కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. మధుర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు మధిర ప్రాంతాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి పథంలో నిలపాలని ఆయన కోరారు. మధిర బోనకల్ మండల కేంద్రాల్లో రైల్వే అండర్పాస్ నిర్మాణాలను చేపట్టే విధంగా రైల్వే శాఖ తో అనుసంధానంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా డిప్యూటీ సీఎం కృషి చేయాలని ఆయన కోరారు.

మధిర నియోజకవర్గం కేంద్రానికి పునర్ వైభవం తీసుకొచ్చే విధంగా అఖిలపక్ష సమావేశంలో సేకరించిన వివరాలు నివేదికల ఆధారంగా పట్టణ అభివృద్ధిని చేపట్టాలని, వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు వినియోగంలోకి తీసుకురావడానికి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను త్వరితగతిన చేపట్టేలా తక్షణ చర్యలు చేపట్టాలని మడుపల్లి కోరారు. రైతు రుణమాఫీ పై రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో ఉద్యమ కార్యచరణ చేపట్టనున్నదన్నారు.

మధిర నియోజకవ్నర్గ వామపక్ష పోరాటాలకు ఉద్యమాలకు పురిటిగడ్డ అని, ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజా ప్రతినిధులు నేతల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల గొంతుకై వామపక్ష పార్టీ గా ఉద్యమ పోరాటాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని గోపాల్ రావు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నరసింహారావు, డివిజన్ కమిటీ సభ్యుడు దొండపాటి నాగేశ్వరరావు, మధిర మండల కార్యదర్శి మంద సైదులు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, పాపినేని రామ నర్సయ్య, వడ్రనపు మధు, రాధాకృష్ణ, ఫనింద్ర కుమారి లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## అసంపూర్తిగా నిర్మించిన కల్వర్టును తక్షణమే పూర్తి చేయాలి

బోనకల్లు: ప్రభాతవార్త,,

మండలంలోని కలకోట నుంచి బ్రాహ్మణపల్లి లింకు రహదారిపై అసంపూర్తిగా నిర్మించిన కల్వర్టును తక్షణమే పూర్తిచేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లతో కలసి సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను సోమవారం కోరారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ... కలకోట నుంచి బ్రాహ్మణపల్లి లింకు రహదారిలో నిత్యం వందలాది మంది రైతులు వ్యవసాయ పనుల అవసరార్థం ఈ రహదారిని ఉపయోగించుకుంటారని అన్నారు. ఈ లింకు రహదారిపై కల్వర్టు అసంపూర్తిగా నిర్మించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు ను పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ఆనందరావు, వంగాల నాగేశ్వరావు, మరిదు మల్లయ్య, వంగాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొదుమూరులో సీఎం కప్ పోటీలు ప్రారంభం

...చింతకాని డిసెంబర్ 9 ప్రభాతవార్త

్తండల పరిధిలోని కొదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10, 11, 12 తేదీలలో మండల వ్యాప్తంగా సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్ రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలకు మండలంలో ఉన్న 26 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల్లో ఉన్న యువత యువకులకు క్రీడల్లో పాల్గొని అవకాశం ఉందని ఆయన అన్నారు ముందస్తుగా పంచాయతీ కార్యదర్శులు దగ్గర రిజిస్టర్ చేసుకొని క్రీడాకారులు పాల్గొనున్నారనీ ఆయన తెలిపారు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ ఓపెన్ లో 2007 తర్వాత జన్మించి ఉన్న వారికి అవకాశం ఉందని, అదే విధంగా అథ్లెటిక్స్ కి జూనియర్, సబ్ జూనియర్ ,సీనియర్ మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో జూనియర్ క్రీడాకారులు 2005 తర్వాత, సబ్ జూనియర్ 2011 తర్వాత, సీనియర్ 2005 కంటే ముందు జన్మించిన యువత యువకులకు ఈ క్రీడల్లో పాల్గొన్న అవకాశం ఉందని ఆయన అన్నారు ఇట్టి సదవకాశాన్ని యువత యువకులు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ముదిగొండ ప్రభాతవార్త:

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యడవల్లి లో యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ను మండల కార్యదర్శి బి. శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించడం జరిగింది. డిసెంబర్ నెల 1415 తేదీలలో సత్తుపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహాసభలు రెండు రోజులపాటు జరుగుతాయని, ఈ మహాసభల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని శ్రీనివాస రావు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. నాగిరెడ్డి,అరుణ గారు , పి. జగదీష్ గారు, బి. నరసింహారావు గారు పాల్గొనడం జరిగినది .

## షాదీ ముబారక్ చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 1వ వార్డు దద్దనాలచెరువు కాలనీకి చెందిన షేక్ అస్రఫ్ కూతురు సుమయ్యా కౌసర్‌కు ఇటీవల వివాహం జరగగా ఆ కుటుంబానికి షాదీ ముబారక్ పథకం కింద ప్రభుత్వ సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1 లక్ష 116 ల చెక్కును సోమవారం కాంగ్రెస్‌పార్టీ వార్డు ఇంఛార్జ్ షేక్ హనీఫ్ వారికి అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500లకే గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ, రైతు బీమా, భరోసా వంటి ఎన్నో పథకాలతో రాష్ట్రంలోఉన్న అన్ని వర్గాల అభివృద్ధితో సంక్షేమంలో ముందుకు వెళుతుం దని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.

# పురపాలకానికి ఆదాయమే కొలమానమా..?

**-ప్రభుత్వ భూములను రక్షించే బాధ్యత లేదా..?**

**-టీపాస్‌లో అనుమతుల నిరాకరణ...నిర్మాణాలు ఆపేదేలే..**

**-నోటీసులిచ్చినా .తగ్గేదేలే అంటున్న ఆక్రమణ నిర్మాణాదారులు**

**-పేదోడు కడుతుంటే కటునిబంధనలు..పెద్దవాళ్ల జోలికే వెల్లరు**

**-అక్రమ భవనాలకు మున్సిపల్ ఇంటినెంబర్లు...ఆదాయం కోసమేనట..?**

**-అన్యాక్రమాంతమవుతున్న 609 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూములు**

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇసొంటరా అంటే ఇళ్లంతా నాదే అన్న సామెతను పెద్దవాళ్లు ఏ అనుభవంతో చెప్పారో కానీ అది నిజమని ఇల్లెందులో భూఆక్రమణ నిర్మాణాదారులు రుజువు చేస్తున్నారు...ఇల్లెందు పురపాలకం పరిధిలో ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టినా పురపాలకం ఇంటినెంబర్లను కేటాయిస్తుండటం...ప్రభుత్వ భూముల రక్షణ తమది కాదు రెవెన్యూదే అనే మాటలను పురపాలక అధికారులు బాహాటంగానే చెప్తుండటం...ఇలా ఇప్పటికే అక్రమ నిర్మాణాలకు ఇంటినెంబర్లను కేటాయించడం...వాటికి పన్నులను సైతం తీసుకుంటుండటంతో ఇదే అదునుగా భావించి ప్రభుత్వ భూముల ఆక్రమణ...వాటిలో పక్కా భవనాలు..ఆపై ఓనర్‌షిప్ సర్టిఫికేట్లు చక చకా జరిగిపోతుండటం గమనార్హం. ఇల్లెందు పురపాలకం పరిధిలో ఇటీవల కాలంలో ప్రభుత్వ భూములను, నాలాలను ఆక్రమించి అక్రమకట్టడాలు కడుతున్నారనే వార్తలు దానావంలా వ్యాపిస్తున్నా...అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా వాటిపై చర్యలు మాత్రం శూన్యమనే చెప్పొచ్చు..పురపాలక అధికారులు కాస్త ముందడుగు వేసి అక్రమ నిర్మాణాల నిలుపుదలకు నోటీసులిచ్చినా...పనులను ఆపాలని హెచ్చరించినా ఆపేదేలే..తగ్గేదేలే ఏంచేకుంటారో చేసుకోండి అనే విధంగా అధికారులను కూరల్లో కరివేపాకుల్లా తీసిపారేస్తున్నారంటే అతిశయోక్తి కాదనే చెప్పొచ్చు. ఇందుకు నిదర్శనమే ఇల్లెందు పట్టణంలో పలు నిర్మాణాలు అక్రమమని, ప్రభుత్వ, నాలా స్థలాలని నిర్ధారించి టీపాస్‌లో అనుమతులను నిరాకరించినా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, వ్యాపార సముదాయాలు పేకమేడల్లా పేర్చుకుంటూ పోతున్నారు. ఇక నిర్మాణాలు ఎలాగూ పూర్తయ్యాయిగా పురపాలకానికి ఆదాయం వస్తుందంటూ ఏకంగా వాటికి ఇంటి నెంబర్లను సైతం కేటాయిస్తుండటం అధికారుల నిర్లక్ష్యమా లోపాయికారి ఒప్పందమా అంటూ పురప్రజలు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. ఇలా విలువైన ప్రభుత్వ భూములు పలువురు బడాబాబులు, కోటీశ్వర్లు తమపైరవీలతో ఎంచక్కా అక్రమ నిర్మాణాలను ఒకటి తర్వాత మరోటి నిర్మించుకుంటూ పోతుంటే వీరిని ఆదర్శంగా తీసుకుని మరికొందరు అదే వరుస క్రమంలో ముందుకెళ్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

**సర్వే నెంబర్ 609 భూములన్నీ హాంఫట్**

పట్టణంలోని 609 సర్వే నెంబర్‌లోగల ప్రభుత్వ భూములను కొంతమంది బడాబాబులు, వ్యాపారులు ఇష్టానుసారంగా ఆక్రమించి భారీ వ్యాపార బహుళ అంతస్తులను నిర్మించుకుంటూ పోతున్నారు. ఇప్పటి వరకు తమను అడిగినోడే లేడంటూ తమకు లోకల్‌తో పనిలేదని తమదంతా పైస్థాయి అధికారులతోనని వారి అనుమతులు ఉన్నాయంటూ బయటకు మేకపోతు గాంభీర్యం చూపిస్తున్నా లోలోపల ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో పైసలతో సమాధానం చెప్పేందుకు సిద్ధపడి ఉన్నట్లు ప్రజలు గుసగులాడుకుంటున్నారు. పై స్థాయి అధికారులు అనుమతులిస్తే స్థానిక అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తారా...లేక పురపాలకం అనుమతులు నిరాకరించిన పలు భవనాలపై స్థానిక అధికారులు చర్యలు ఏ మేర తీసుకుంటారో చూద్దామంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

**రెవెన్యూ కొరడా ఝుళిపించేనా..!**

ఇల్లెందు పురపాలకం పరిధిలోని 609 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూములను అక్రమించి నిర్మాణాలు చేపడుతున్న విషయం రెవెన్యూ అధికారుల దృష్టిలో ఉన్న నేపథ్యంలో ఆ నిర్మాణాలపై తహసిల్దార్ విచారణ మొదలు పెట్టారు. సంబందిత నిర్మాణాలకు సంబందించిన అనుమతులు, పత్రాల పరిశీలనకై విచారణలో ఎటువంటి నిజాలు వెల్లడవుతాయే వేచి చూడాలి మరి.






# ప్రతి రోజు 45వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి

**- వర్షాల వల్లనే బొగ్గు ఉత్పత్తి తగ్గింది**

**- ఈ నెల 12 నుంచి 16 వరకు ఏరియా మల్టీ డిపార్టుమెంట్ సమావేశాలు**

**- మణుగూరు ఏరియా ఇంచార్జి జీఎం టీ.లక్ష్మీపతిగౌడ్**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :

ప్రతి రోజు 45వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని, ఇందుకు అనుగుణంగా పని గంటలను పెంచుకుని మ్యాన్‌పవర్, యాంత్రీక శక్తిని ఉపయోగించుకోవాలని మణుగూరు ఏరియా ఇంచార్జి జీఎం టీ.లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియాకు 2023-24 సంవత్సరానికి సంస్థ బొగ్గు ఉత్పత్తి 126.91 లక్షల టన్నులు, భూగర్భగనులు 1.41 లక్షల టన్నులు, ఉపరితల గనులు 125.50 లక్షల టన్నులు, మట్టి త్వవకాలు 839.20లక్షల క్యూబీక్ మీటర్లు, కంపెనీ షావెల్స్ ద్వారా 141.27 లక్షల టన్నులు, ఆఫ్‌లోడింగ్ ద్వారా 697.93 లక్షల క్యూబీక్ మీటర్లు, కోల్ ట్రాన్స్ పోర్టు 128.97 లక్షల టన్నులు, ఉత్పాదకత 14.24 టన్నులు నిర్దేశిత లక్ష్యమని అన్నారు. అదేవిధంగా 2024-25 సంవత్సరానికి సంస్థ బొగ్గు ఉత్పత్తి 127.60లక్షల టన్నులు, భూగర్భగనులు 2.10 లక్షల టన్నులు, ఉపరితల గనులు 125.50 లక్షల టన్నులు, మట్టి త్వవకాలు 997లక్షల క్యూబీక్ మీటర్లు, కంపెనీ షావెల్స్ ద్వారా 170 లక్షల టన్నులు, ఆఫ్‌లోడింగ్ ద్వారా 827లక్షల క్యూబీక్ మీటర్లు, కోల్ ట్రాన్స్ పోర్టు 127.60 లక్షల టన్నులు, ఉత్పాదకత 13.90 టన్నులు నిర్ధేశిత లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురవడంలో బొగ్గు ఉత్పత్తి, మట్టి తొలగింపుకు అంతరాయం ఏర్పడిందన్నారు. అయినప్పటికీ అంకిత భావతంతో సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు సమిష్టకృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 12 నుంచి 16 వరకు ఏరియాలో మల్టీ డిపార్టుమెంట్ అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు, ఈ నెల 12న మణుగూరు ఓసీ, కేపీయూజీ, 13న పీకేఓసీ-4, 14న పీకేఓసీ, 16న కేసీహెచ్‌పీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత పవర్ పాయింట్ ద్వారా కంపెనీ, ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత లక్ష్యాలు, యంత్రాల సామర్ధ్యం, పనిగంటల వినియోగం, కోల్ ట్రాన్స్ పోర్టు, వినియోగం, కోల్ గ్రేడ్స్, ధరలు తదితరత అంశాలపై వివరాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు ఏస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎ(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, డాక్టర్ శేషగిరిరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, సాయిల సురేష్ పాల్గొన్నారు.




# నేటి నుంచి సమ్మెలోకి కేజీబీవీ సిబ్బంది....!

**చర్చలకు పిలిచిన ప్రభుత్వంనేడు చర్చలకు వెళుతున్న ఉద్యోగ సంఘంచర్చల నేపథ్యంలో నేడు కూడా కొనసాగునున్న రిలే దీక్షలు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

సర్వ శిక్ష అభియాన్ పరిధిలోని సంఘం ఆధ్వర్యంలో కేజీబీవీ బోధన సిబ్బంది ,బోధనేతర సిబ్బందితో సహా ఇతర సిబ్బంది నేటి నుండి నిరవధిక సమ్మెలోకి దిగుతామని ప్రభుత్వానికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. నిరవధిక సమ్మె రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహాలు జరిగాయి. కాగా ఒక రోజు ముందుగానే ప్రభుత్వం స్పందించి ఆ సంఘ నాయకులను సోమవారం సాయంత్రం మూడు గంటలకు చర్చలకు రావాలని పిలిచింది. కాగా చర్చలకు వెళ్లేందుకు సమయం సరిపోదని మంగళవారం చర్చలకు వస్తామని సంఘ నాయకులు ప్రభుత్వానికి తెలిపారు. ఈ నేపథ్యంలో నేటి నుండి జరగాల్సిన నిరవధిక సమ్మెను మార్చుకొని కేజీబీవీ సిబ్బంది నిరవధిక సమ్మె కాకుండా నేడు కూడా రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని ఆ సంఘం తీర్మానించింది. అయితే చర్చలు సఫలం అయితే సమ్మె విరమణ చేస్తామని లేకుంటే నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈనెల ఆరవ తేదీ నుంచి దాదాపు 20 నుంచి 21 వేల మంది రిలే నిరాహార దీక్షలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న విషయం తెలిసిందే. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తమ ప్రభుత్వం రాగానే వందరోజుల లోపులో సర్వ శిక్ష అభియాన్ పరిధిలో ఉన్న కేజీబీవీ తో సహా ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని సంఘ నాయకులు గుర్తు చేస్తున్నారు. సీఎం తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఇప్పటికే అనేకసార్లు ఆందోళనలు చేసినప్పటికీ సంవత్సరం గడిచిన తమకు ఇచ్చిన హామీ నెరవేరలేదని వారు అంటున్నారు. తాము అనేక దశాబ్దాలుగా అరకొర జీతంతో క్వాలిఫైడ్ అయ్యి ఉండి ,డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికై ,అన్ని అర్హతలు ఉన్న తమను రెగ్యులర్ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కేజీబీవీ లో పనిచేసే క్వాలిఫైడ్ టీచింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశం ఉన్నప్పటికీ , ప్రభుత్వాలు తమను పట్టించుకోవడంలేదని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల్లో కేజీబీవీలో పని చేసే టీచింగ్ సిబ్బందిని ఇతర సిబ్బందిని రెగ్యులర్ చేశారని , తెలంగాణ రాష్ట్రంలో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కచ్చితంగా తమను రెగ్యులర్ చేస్తుందని తాము నమ్మినప్పటికీ తమ ఆశలు నెరవేరలేదు అంటున్నారు .ఏడాది గడిచిన సీఎం తమను పట్టించుకోవటం లేదని గత్యంతరం లేక సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని ఆ సంఘం నాయకులు పేర్కొంటున్నారు. నేడు జరిగే చర్చల్లో ముఖ్యమంత్రి తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని ,లేని పక్షంలో సమ్మెబాట తప్పదని వారు అంటున్నారు. కేజీబీవీ గురుకులాల్లో బోధన సిబ్బంది చేసే కష్టం ,తెస్తున్న ఫలితాలు ప్రభుత్వానికి తెలుసని, తమ కష్టాన్ని చూసి కష్టానికి తగిన ఫలితం, గుర్తింపు లేకుండా పోయిందని ఉద్దేశాన్ని అనేక ఉద్యోగ సంఘాలు వ్యక్తపరిచాయని వారు పేర్కొంటున్నారు . సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఉద్యోగ సంఘాలతో జరిగిన సమావేశంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు కేజీబీవీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ముక్తకంఠంతో కోరిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఆవేదనను అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించి, శుభవార్త చెప్పాలని ఆందోళన బాట పట్టిన ఉద్యోగులు ముక్తకంఠంతో కోరుతున్నారు. చర్చల అనంతరం ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో.... కేజీబీవీలో పనిచేసే సిబ్బంది ఆందోళన బాట పడితే దాదాపు ఆయా గురుకులాలన్నింటిలో ని పిల్లలను , ఇండ్లకు పంపించాల్సిన పరిస్థితి వస్తుందా ... లేక ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని ఈ ఉద్యోగులకు శుభవార్త చెబుతుందా ...నేడు తేలనుంది .



# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## సంబంధిత అధికారులకు మున్సిపల్ కమిషనర్ ఆదేశం

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 9 ప్రభాత వార్త*

నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ మరియు టౌన్ ప్లానింగ్ రెవెన్యూ సంబంధిత అర్జీలు ఎక్కువగా రాగ సంబంధిత అధికారులకు అందజేసి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా ఫీల్డ్ విజిట్ చేసి అట్టి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. బీసీ కాలనీకి చెందిన అర్జీదారులు ఒకరు మా ఇంటి నెంబర్ తప్పు ఉన్నదని అది మార్చాలని అర్జీ పెట్టగా,సంబంధిత ఆర్ఐ గారికి ఇచ్చిఅదిఇప్పుడేపరిష్కారమయ్యేలా చూడాలని కమిషనర్ అన్నారు. రావర్తి నగర్ లో ఒకరు తమ అమ్మ గారి పేరు మీద ఇంటి నెంబర్ ని తమ పేరు మీదకి మార్చాలని అర్జీ పెట్టగా సంబంధిత ఆర్ ఐ గారికి ఇచ్చి వారి ఇంటికి వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అది మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సానిటేషన్ సంబంధించిన కంప్లైంట్స్ అన్ని ఏఎంసీ గారికి అందజేసి సానిటరీ సూపర్వైజర్ గారు ఏఎంసి గారు వాటిని అన్నిటిని త్వరగాపరిష్కరించాలని అన్నారు నాలుగో డివిజన్లో తమ ఇంటి ఆవరణలో గుంటలో నీరు ఆగి అవి పోయేటందుకు వీలు లేకుండా ఉన్నది అని చెప్పగా సానిటరీ సూపర్వైజర్ గారికి అవి తక్షణమే సక్కింగ్ మిషన్ ద్వారా నీరు తొలగించాలని అన్నారు అంతే ఎన్ఎస్పి కావ్య టర్స్ పక్కన పిచ్చి మొక్కలు మొలిచి ఉన్నాయి, అవి తొలగించాలని అర్జీ పెట్టగా అట్టి ప్లాట్ యజమానికి నోటీసులు ఇచ్చి ఆ పిచ్చి మొక్కల నీ చెత్తని తొలగించాలని తొలగించిన తర్వాత ఎంత అయితే ఖర్చు అయిందో అంత ప్లాట్ యజమానికి ఫైన్ విధించాలని సానిటరీ సూపర్వైజర్ గారితో చెప్పారుప్రకాష్ నగర్ కి చెందిన దివ్యాంగులు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని అర్జీ పెట్టగా అర్హులందరికీ అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగినది వరద బాధితులు కంప్లైంట్స్ వస్తున్నందున అవి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఫస్ట్ మరియు సెకండ్ సర్వే జరిగిన తర్వాత కూడా ఎవరెవరికి డబ్బులు పడలేదు వాటిని సపరేట్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ గారు సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగినది.



## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ...

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 9 ప్రభాత వార్త*

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లి అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ అన్నారు. ఆమె జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకుంటూ బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం ఖమ్మం నగరం లోని అన్నం సేవా ఫౌండేషన్, అనాథల శరణాలయం నందు సుమారు 300 మందికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి వెంకయ్య, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర వడ్డెబోయిన నరసింహారావు, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రావర్తి శరత్, తేజావత్ హుస్సేన్, జిల్లా మహిళా, మైనారిటీ, కిసాన్,సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, తదితర నాయకులు పాల్గొన్నారు



## సినీ సంగీత విభావరి కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగ బత్తిని రవి కి సన్మానం.

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 9 ప్రభాత వార్త:*

ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం ఘంటసాల 102వ శతజయంతి సందర్భంగా స్వర సుధ మ్యూజిక్ యూనిట్ వారు నిర్వహించిన ఓహో మేఘమాల సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగ బత్తిని రవి ని ఘనంగా స్వర సుధ ముఖ్య సలహాదారులు డాక్టర్ శ్రీమతి వనం కృష్ణవేణి , సంస్థ అధ్యక్షులు కొమ్మరాజు మాధవరావు , గౌర వాధ్యక్షులు పారుపల్లి సురేష్ , కార్యక్రమ వ్యాఖ్యాత జి రవీందర్ , ఉపాధ్యక్షులు వి.వి రెడ్డి , బిజెపి కుమార్ , కె.వి రమణ , పిన్నెల్లి యాదగిరి లు శాలువతో సత్కరించి సన్మానించారు . ఈ సందర్భంగా వనం కృష్ణవేణి మాట్లాడుతూ కళారాధన కలిగి , కళలకు చేయూతనిస్తు , కళాకారులను ఆదరిస్తు , కళా సంస్థలకు వెన్నుదన్నుగా ఉన్న గౌరవనీయులు డాక్టర్ నాగబత్తిని రవి ని సన్మానించుకోవడం కళలకు అందించే నిజమైన గౌరవం అని కొనియాడారు .




## సిపిఎం పోరాటల ఫలితంగా.. సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సాధించుకున్నాం

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 9 ప్రభాత వార్త*

సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సారధి నగర్ మామిల్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జిని,సిపిఎం ప్రతినిధి బృందం సోమవారం పరిశీలించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జి సిపిఎం పోరాటాల ఫలితంగానే వచ్చిందని ఆనాడు అఫ్రోజ్ సమీనా మున్సిపల్ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు దానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించారని, రైల్వే వారితో మాట్లాడి ఆ స్థలాన్ని కూడా కేటాయించడం జరిగింది ఆనాడు మున్సిపల్ కౌన్సిల్లో ప్రతిపాదనలు పెట్టి మున్సిపల్ బడ్జెట్ నుండి ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం జరిగింది సిపిఎం పార్టీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇప్పుడున్న మంత్రులు మేము చేశాము, మేము చేశామని ప్రగల్భాల్ పలుకుతున్నారు. ఇంకా రైల్వే అండర్ బ్రిడ్జి పక్కన వర్షాకాలం వస్తే నీరు నిలిచిపోతుంది ఆ నీరు నిలిచిపోకుండా డ్రయిన్ ని సరిగా నిర్మాణం చేపట్టలేదు అండర్ బ్రిడ్జి కింద అండర్ పైపు లేసి నీరు పోయేటట్టు చేయాలి అలాగే అండర్ బ్రిడ్జి లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అలాగే లైట్లని పగలు కూడా వెలిగేటట్లు చేయాలి చీకటిగా ఉన్నది ద్విచక్ర వాహనాలు అట్నుంచి ఇటు నుంచి వాహనాలను కనిపించడం లేదు కావున పగలు కూడా లైట్లనే వెలిగించాలని ఈ ప్రతినిధి బృందం కోరడం జరిగింది..







## ప్రచురణార్థం ఎలిమెంటరీ విద్యలో డిప్లొమా పరీక్షా హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలి.

### జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ

*ఖమ్మం, డిసెంబర్ 09, ప్రభాత వార్త :*

ఎలిమెంటరీ విద్యలో డిప్లొమా ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్ సైట్ www.bse.telangana.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 18 నుండి 24 వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్వజ్ఞలో గ్రీన్ డే వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ ,9 ప్రభాత వార్త:*

పచ్చదనానికి నిదర్శనమైన, గోప్పతనానికి తార్కాణమైన పచ్చని రంగులోని ప్రత్యేకతను, స్ఫూర్తిని విద్యార్థులలో నింపుటకు స్థానిక వి.డి.వోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో గ్రీన్ డే ను నిర్వహించారు.సర్వజ్ఞ విద్యార్థులు ఆకుపచ్చని దుస్తులు ధరించి, ఆకుపచ్చని రంగులతో గాలి బూరలను, ప్రాంగణమంతా పచ్చదనంతో తీర్చిదిద్ది ఆకుపచ్చరంగు యొక్క ప్రత్యేకతను చాటుకున్నారు. ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. ప్రతి చిన్నారి ఆకుపచ్చని వస్త్రములు ధరించి పాఠశాల ప్రాంగణమంతా సందడి చేశారు. పచ్చని పొలాల వలె ప్రతి చిన్నారి పాఠశాల ప్రాంగణమంతా వికసించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమా మాట్లాడుతూ విద్యార్థులందరూ పచ్చని దుస్తులు ధరించి, ఎంతో వైవిధ్యంగా గ్రీన్ డే ను నిర్వహించటం సంతోషమని తెలిపారు. పచ్చని కూరగాయలు, ఆకు కూరలు తినటం వలన ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశమిచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇటువంటి విభిన్నమైన చిన్నారులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించటంలో మా పాఠశాల ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. విద్యార్థులను చైతన్యవంతులను, కార్యోన్ముఖులను చేయుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. పచ్చని కూరగాయలు, వస్తువులతో ప్రాంగణమంతా కనులవిందుగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్.వి నాగేంద్రకుమార్, నీలిమ, ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి 10వ తరగతి విద్యార్థులకు బయోలజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు పరీక్షను సోమవారం నిర్వహించారు. దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్టు పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి నర్సాపురం పాఠశాలకు చెందిన జే.నిషాల్, ద్వితీయ బహుమతి పర్ణశాల పాఠశాలకు చెందిన జే.సుశ్మితలత, తెలుగుమీడియంలో మొదటి బహుమతి దుమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్లో చదువుతున్న జీ.వెంకటరమణ, ద్వితీయ బహుమతి నర్సాపురంలో చదువుతున్న సీహెచ్ అక్షయప్రియలు గెలుపొందారు. పోటీ పరీక్షల్లో విజేతలకు మెమెంటోలను అందించారు.ఈ కార్యక్రమంలో మండల కో.ఆర్డినేటర్ ఏ.జే.ప్రభాకర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు సకల సౌకర్యాల కల్పన

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్
- గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :*
తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీకళాశాల (మణుగూరు) విద్యార్థులకు సకలసౌకర్యాలతో విద్యాబోధన, ఉన్నత చదువులకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన సోమవారం కళాశాలను సందర్శించిన న్యాక్ బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, లాబోరేటరీ, కంప్యూటర్ శిక్షణ, ఆటలు, విద్యార్థుల ఆరోగ్యంపట్ల తీసుకుంటున్న శ్రద్ధ తదితర అంశాలను న్యాక్ బృందానికి వివరించినట్లు తెలిపారు. కళాశాలలో చదివిన విద్యార్థులు జేఈఈ, నెట్, ఎంసెట్ కోచింగ్ కొరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నామని, ర్యాంకు వచ్చిన విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, డాక్టర్ విద్యను అభ్యసిస్తున్నారని, వారికి ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా గిరిజన కళాశాలను అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించి విద్యాబోధన చేస్తున్నట్లు ఆయన న్యాక్ బృందానికి తెలిపారు. అనంతరం న్యాక్ బృందం చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఎల్లప్ప మునిరాజ్ మాట్లాడుతూ.. కళాశాల ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు చదువుతున్న విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి, పూర్వ విద్యార్థుల విద్యావరంగా నైపుణ్యాలు, ప్రస్తుత విద్యార్థుల సామర్థ్యాలు క్షున్నంగా పరిశీలించి కేంద్రప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ నివేదిక ఆధారంగా కళాశాలకు గ్రేడు ప్రకటించి ఆగ్రేడు ప్రకారం యూనివర్సిటీ గ్రాండ్ కమీషన్ కళాశాలకు నిధులు విడుదలవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాక్ బృందం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ లాలిన్ తుంగ, ప్రిన్సిపాల్ దిలీప్‌సేథ్, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నా ఆకోజు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం భూగర్భగనిలో తగ్గిన నీళ్లు

- ప్రత్యేక మోటార్లతో తోడేస్తున్నాం
- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగనిలోకి అకస్మాత్తుగా నీరు బయటికి రావడం జరిగిందని, ప్రత్యేక మోటార్ల ద్వారా బయటికి పంపుతున్నామని ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ తెలిపారు. ఈ నెల 7న 2900జీపీఎం వాటర్ వచ్చిందని, ప్రస్తుతం 1150జీపీఎం వాటర్ ఉందని, వాటర్‌శాతం తగ్గుముఖం పట్టిందని అన్నారు. భూమి పొరల్లో నుంచి నీరు వచ్చిందని, 42లెవల్‌లో నీరు రావడంతో యంత్రాలను మ్యాన్‌పవర్‌ను సురక్షితంగా బయటికి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎలాంటి నష్టం జరగలేదని, గనిలోకి చేరుతున్న నీటిని మోటార్ల ద్వారా బయటికి పంపిస్తున్నామని, బొగ్గు ఉత్పత్తికి పూర్తిగా బ్రేక్ పడిందని, నీటిని పూర్తిగా తోడేసిన తర్వాత బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ అవినీతిపై విచారణ చేపట్టాలి

- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎంకు సామాజిక కార్యకర్త కర్నె బాబు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ మురళీమ్యాన్‌పవర్ సెక్యూరిటీలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్‌కు సామాజిక కార్యకర్త కర్నె బాబు వినతి అందజేశారు. పూర్తి ఆధారాలతో మురళీమ్యాన్‌పవర్ ఏజెన్సీ పై సమగ్రవిచారణ జరిపించాలని టెండరును బ్లాక్‌లిస్టులో పెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి ఘన సన్మానం

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 9.*



మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఇటీవల ఆన్లైన్లో నిర్వహించిన పినపాక యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో గెలుపొందిన మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహాద్రి మనోజ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, రానున్న పంచాయతీ ఎన్నికల్లో మండలంలో ఉన్న 23 గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు గెలుపు కోసం యూత్ కమిటీ ఆధ్వర్యంలో కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి యువత ముందుండాలని తెలిపారు.తాసిల్దార్ అద్దంకి నరేష్ ని కలిసిన యువజన కమిటీ అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ఏటువంటి అవసరాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ నాయకులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :*
మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని అటువంటి ఒక మహానాయకురాలు జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సతీష్, పార్టీ నాయకులు పోలమూరి రాజు, కూచిపూడి బాబు, బల్లెం సురేష్, గుడిపూడి కోటేశ్వరరావు, మధు, గాండ్ల సురేష్, స్వేతన్, రాంరెడ్డి, రహీం, కనకయ్య, వెంకట్రావుగౌడ్, కురం రవి, సీతయ్య, సాంబశివరావు, నాగేశ్వరరావు, మానస, ఆదిలక్ష్మి, స్వరూప, సుజాత, దేవి, ద్వాలి తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలి

- మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :*



ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో రానున్న ఏ ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని, అందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్ బొలిశెట్టి నవీన్, మాజీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, ఎడ్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు ఆవుల నర్సింహారావు, యూసఫ్, ప్రభుదాస్, అక్కి నర్సింహారావు, సతీష్, చంద్రయ్య, నాగరాజు, గురవయ్య, బోయిళ్ల రమణయ్య, బోయిల్ల రాజు, తెల్ల రామకృష్ణ, సెట్టి ప్రసాదు, దేగల ప్రశాంత్, గద్దం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఎస్సీ కార్పోరేషన్ నిధులు విడుదల చేయాలి

- మాదిగజేఏసీ రాష్ట్రప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09 :*
గత కొన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని మాదిగజేఏసీ రాష్ట్రప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతమ్‌ను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి ఎస్సీ కార్పోరేషన్ పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. నిధులు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన 75శాతం నిధులను మాదిగలకే కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలుపరచాలని, మాదిగలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి కుటుంబానికి రూ.12లక్షల ఆర్థికసహాయం ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రూ.750కోట్లు కేటాయించాలని, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కోసం సంవత్సరానికి రూ.1000కోట్లు కేటాయించాలని, మౌళికవసదుపాయాలు కల్పించడానికి ఎస్సీ సబ్‌ప్లాన్ బడ్జెట్ విడుదల చేయాలని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగజేఏసీ అధ్యక్షులు గద్దల రమేష్ పాల్గొన్నారు.

## ఏరియాలో ఫలితాలను ప్రకటించాలి



ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:

ట్రైం రేటెడ్ ఫలితాలు ప్రకటించాలని టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ యండి. జాఫర్ హుస్సేన్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో ఎలాంటి రాత పరీక్షలు నిర్వహించిన, చాలా పారదర్శకంగా వెంటనే మెరిట్ లిస్ట్ పెట్టి ఎలాంటి అపోహలకు అవకాశం లేకుండా చేస్తూ సింగరేణి సంస్థను ఆదర్శంగా ఉంటుందన్నారు. కానీ ఇల్లందులో ఇందుకు భిన్నంగా జరుగుతుండటం దురదృష్టమని, ఇటీవల ట్రైం రేటెడ్ ఖాళీలను భర్తీ చేయడానికి పంపాపరేటర్, సంప్లింగ్ మజ్దూర్, వాలాపరేటేర్, డంప్ మెన్, ట్రిప్ మెన్, సర్వే లలో పోస్టుల కోసం నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించారన్నారు. ఎక్కడ తేడా వచ్చిందో కానీ రిజల్ట్స్ ను ప్రకటించకుండా కోల్డ్ స్టోరేజీలో ఉంచారని విమర్శించారు. ఖాళీలను భర్తీ చేయడానికి వ్రాత పరీక్షలు నిర్వహించి నెలలు గడుస్తున్నా ఫలితాలు ప్రకటించకపోవడంతో అనేక అనుమానాలు, పుకార్లు షికార్లు చేస్తున్నాయని ఆరోపించారు. కొందరు నాయకులు తమ అనుయాయుల ప్రమోషన్ కోసం పట్టుపడుతూన్నారని, అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫలితాలను పక్కన పెట్టించారని కార్మికులు అనుకుంటున్నారని పేర్కొన్నారు. నిజమైన అర్హులు ఈ పుకార్లకు భయపడుతూ నిజాయితీగా పని చేసిన మాకు ఈ పరిణామాల వలన ప్రమోషన్ రాదేమోనని భయ పడు తున్నారన్నారు. అధికారులు వెంటనే ఫలితాలు ప్రకటించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని ఎలాంటి అవకతవకలు జరిగినా తమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరుకు సిద్ధపడుతుందని హెచ్చరించారు.

## రైతుల భూములను సేకరించడం సరికాదు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



సమీకృత గురుకుల నిర్మాణానికి చేయదలచిన ఆ భూములు నిర్మాణ యోగ్యమైనవి కావని బిఆర్ఎస్ నాయకులు సోమవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నిర్మాణానికి అనువు కానీ ప్రదేశాలలో సమీకృత గురుకుల పాఠశాల భవన సముదాలను నిర్మించవద్దని కోరారు. ఇటు పర్యావరణ దృష్ట్యా, అటు భూమి దృష్ట్యా నిర్మాణ యోగ్యం కాని చోట సమీకృత గురుకుల భవన సముదాయాలు నిర్మించడం ఇబ్బందులు జరిగే ప్రమాదం లేకపోలేదని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి రైతులు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వ అవసరాల పేరిట సేకరించ వద్దన్నారు. సమీకృత గురుకుల స్థల అన్వేషణలో భాగంగా 40 ఎకరాల భూ సేకరణ లక్ష్యంగా వందల ఏళ్లుగా 25 కుటుంబాల రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ఎంపిక చేస్తుండడం పట్ల రైతులను కలవర పాటుకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత గురుకల నిర్మాణం చేసే స్థలం అండర్ కోల్ మైన్స్ సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో భాగంగా వందల ఏళ్లుగా బొగ్గును వెలికితీయడం జరిగిన ప్రదేశమని అంతేకాకుండా ప్రతి ఏటా వర్షాకాలంలో బుగ్గ వాగు పొంగి ముంపుకు గురవుతుందని గుర్తు చేశారు. అదేవిదంగా ప్రక్కనే డంపింగ్ యార్డ్ కూడా ఉండటంతో కాలుష్య సమస్యతో పాటు త్వరలో తెరవబోయే పూసపల్లి మైనింగ్ వల్ల వాతావరణ కాలుష్యం సమస్యలు ఏర్పడి భావిభారత విద్యార్థుల ఆరోగ్యరీత్యా అనేక సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. సమీకృత గురుకుల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఖాళీగా ఉన్న వందల ఎకరాల బీడు భూములను గుర్తించి పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, అజ్మీర బావు సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, సాతాల హరికృష్ణ, భూక్యా సురేష్ నాయక్, భూక్యా హుస్సేన్, బోడ రమేష్, గుగులోత్ శ్రీను, ధరవత్ రమేష్, అంగోత్ మంగీలాల్, బానోత్ మోతిలాల్, భద్రం, మంద శ్రీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి సాధించాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో కార్మికులు, అధికారులు రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతలను సాధించాలని జేకే ఉపరితలగని ఏజెంట్ ఎ.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞను చేసి మాట్లాడుతూ జేకే ఉపరితలగని ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఒక్క ప్రమాదం కూడా జరగకుండా ఉత్పత్తి, ఉత్పాదకతను సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ ముఖ్య ఉద్దేశ్యంతో కార్మికుల రక్షణే ధ్యేయమన్నారు. విధుల్లో అధికారులు సూచించిన రక్షణ సూత్రాలను తూచాతప్పకుండా పాటిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని అదనపు మేనేజర్ శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజినీర్ చిన్నయ్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భజనమందిరం ఈవోకు జాతీయ అవార్డు



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:

దేవాదాయ ధర్మాదాయ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలం, పట్టణంలోని పాండురంగ భజన మందిరం నందు గ్రేడ్1 కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న కె. సులోచన తన విధినిర్వహణలో చేసిన సేవలను గుర్తించి,బహుజన సాహిత్య అకాడెమీ(బీఎస్ఏ) నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా ది బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు- 2024 కి ఎంపిక అయినట్లు ప్రకటించారు. ఈ నెల 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే బీఎస్ఏ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డుని అందజేయనున్నట్లు, ఈ కాఫరెన్సులో ఆలిండియాలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగెట్స్ హాజరవుచున్నట్లు తెలియజేసినారు.ఇందుకు సంబంధించిన అవార్డు ఆహ్వాన పత్రాన్ని ఆదివారం అవార్డు సెల్లెక్టన్ కమిటీ నేషనల్ ఛైర్మన్, బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ హైదరాబాద్ లోని బీఎస్ఏ జాతీయ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఈఓ తనకు ఈ అవార్డు ప్రకటించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. అట్టి అవార్డు పత్రాన్ని ఆలయ అర్చకులతో పాండురంగ స్వామివారి వద్ద పెట్టించి, పూజ చేయించి తీసుకొని, ఆనందంగా స్వీట్లు పంచినారు.

## గోచికొండ ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:



ఏఐసీసీ అధినేత్రి, యంపి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ కార్మిక వాడలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ఉద్యమాలలో ఎంతోమంది అసువులు బాసడంతో సోనియాగాంధీ చలించిపోయి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజారంజాక పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత, శైను, శిరీష, నరసమ్మ, విజయలక్ష్మి, ఉమా, సల్మా తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మోడల్ మార్కెట్ గదుల కిరాయిల నిర్ణయం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పురపాలకం పరిధిలో నిర్మించిన మోడల్ మార్కెట్ గదుల కిరాయిలను నిర్ణయిస్తూ మున్సిపల్ పాలకవర్గం నిర్ణయం తీసుకుందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం పురపాలక సమావేశ మందిరంలో మున్సిపల్ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 6 తీర్మాణాలను ఆమోదించినట్లు ప్రకటించారు. సమావేశంలో ముందుగా ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతికి కౌన్సిల్ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. అనంతరం మెడల్ మార్కెట్ గదులకు సంబందించి క్రిందిఫ్లోర్ గదులకు రూ.2000, పైఫ్లోర్ గదులకు రూ.1500 వందలు కిరాయి రేట్లను నిర్ధారించింది. అదే విధంగా లలిత్‌కళామందిర్ రోడ్‌లో నిర్మించిన కాంప్లెక్స్‌లను టెండర్ ప్రాసెస్ ద్వారా కిరాయిలకు ఇవ్వాలని, మొత్తం 6 తీర్మాణాలకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో 17 మంది కౌన్సిలర్లు, ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులు హాజరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుశ్‌షావళి, డీఈ మురళి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోనియాగాంధీతోనే సిద్దించింది



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధింపచేసిందని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియేల్, పులి సైదులు అన్నారు. సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదినంను పురస్కరించుకుని కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభీష్టంను గౌరవిస్తూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనను కొనసాగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, నియోజకవర్గ, పట్టణ నాయకులు ఎదల్లపల్లి అనుసూయ, జాఫర్, మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం, చిల్లా శ్రీను, వీరభద్రం, సుదర్శన్‌కోరి, మహబూబ్, చెంచమ్మ, పాయం స్వాతి, పద్మ, నిర్మల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రాథోని చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పునరుద్దరణ

పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త

సాగర్ జలాలు విడుదలవుతున్న సందర్భంగా పెనుబల్లి రాథోని చెరువుకు నీరు రాథోని చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించేందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో సుమారు 14 లక్షలు విలువ చేసే ట్రాన్స్‌ఫార్మర్, ఇంకా ఒక లక్ష రూపాయలు విలువగల వ్యాకుమ్ పంప్‌లు, ఇతర ఎలక్ట్రికల్ సామాన్లు కొనుగోలు చేసి రాబోయే దాల్వ పంటకు నీటి సదుపాయం ఆటంకం కలగకుండా సోమవారం పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావులు దగ్గర ఉండి పనులు పర్యవేక్షించారు.

## సీఎండీపై గ్లోబల్ ప్రచారం చేస్తున్న శ్రీనివాస్‌ని విధుల నుంచి తొలగించాలి

### - జీఎంను కలిసిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ నాయకులు



రుద్రంపూర్, డిసెంబర్ 9 - (ప్రభాతవార్త):

సీఎండీపై గ్లోబల్ ప్రచారం చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్‌ని విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సెక్యూరిటీ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నటువంటి అగ్రకుల వర్గానికి చెందినటువంటి సుంకరి శ్రీనివాస్ అనే సూపర్వైజర్ చాలా సంవత్సరాలుగా అక్కడ పని చేస్తున్నటువంటి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పై కుల వివక్ష చూపుతూ నేను చెప్పింది వేదం నేను చేసింది శాసనం అనే విధంగా వారిని అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టేవాడు వాటిపై మునుపు సింగరేణి వారికి అనేక కుల సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అతనికి ఉన్న రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని తనకు ఏమీ కాకుండా చూసుకున్నాడు. ఇదే అదునుగా చూసుకొని తన స్థాయిని మరిచి ఏకంగా గిరిజన సింగరేణి సిఎండి అయినటువంటి బలరాం నాయక్ పై సోషల్ మీడియాలో సీ అండ్ ఎండిగా బలరాం నాయక్ ని తొలగిస్తున్నారు,అగ్రవర్ణాలకు చెందినటువంటి వేరే వారిని సింగరేణి సి ఎండి గా నియమిస్తున్నారు అని సోషల్ మీడియాలో వాట్సాప్ మరియు ఫేస్బుక్ వేదికగా గిరిజన ది లీడ్ కించపరుస్తూ పోస్టులు పెట్టడం జరిగింది.దీనిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అందరు కలిసి కుల దురహంకారి అయిన సుంకర. శ్రీనివాస ను విధుల నుండి తొలగించాలని జీఎం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై సత్వరమే చర్యలు తీసుకొని సుంకర.శ్రీనివాసు నో విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో జిల్లా ఎస్పీని కలిసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్య విధంగా ఫిర్యాదు చేస్తామనితెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆన్ తోటి. నాగేశ్వరరావు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకు కలకోటి. ఐలయ్య, రాసపల్లి. రాజేంద్రప్రసాద్, మాజీ రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి.సాగర్, మైనార్టీ నాయకులు ఎండి.యాసుఫ్ బీసీ సంఘం నాయకులు పెద్దుటు. శ్రీకాంత్ తదితర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేయకపోతే నిరసన నిద్ర చేపడతాం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 9 - (ప్రభాతవార్త):



ముస్లిం మహిళల కుట్టు మిషన్లు పంపిణీ చేయకపోతే నిరసన నిద్ర చేపడతామని, కుట్టుమిషన్ల పంపిణీకి ఎమ్మెల్యేలు, అధికారులు చొరవ చూపాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం నాలుగు నియోజకవర్గాల ముస్లిం మహిళల కుట్టుమిషన్లు సుమారు 400 గత ప్రభుత్వం మంజూరు చేసిందని, పంపిణీ చేయకుండా అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఏడాది అయినప్పటికీ పంపిణీ ఎందుకు చేయటం లేదని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రశ్నించారు. అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించడం లేదని త్వరలో పంపిణీ చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు, నియోజకవర్గ ప్రజాప్రతినిధుల కార్యాలయాలు ముందు నిరసన నిద్ర చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తక్షణమే కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## రక్తదానం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సింధు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న భద్రమ్మ అనే మహిళకు శస్త్ర చికిత్స కోసం రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా ఆమె కుటుంబ సభ్యులు జన చైతన్య ట్రస్ట్ చైర్మన్, సభ్యులకు తెలపగా సోమవారం ట్రస్ట్ ద్వారా డోనర్ జక్కుల శివతో మాట్లాడి వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం జరిగింది.

## హేమచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 - (ప్రభాతవార్త):

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వారా నిర్వహించబడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలం లోని హేమచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు ప్రారంభించారు, ఈ సందర్భంగా హేమచంద్రపురం కొనుగోలు కేంద్రం లో ధాన్యం అరబెట్టుకున్న రైతులతో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పొందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తెలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు, ఇప్పటికే సుజాతనగర్, పెనగడప, రేగళ్ల, చుంచుపల్లి మరియు చాతకొండ మొదలగు ధాన్యం కొనుగోలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు సుమారు 56 లక్షల రుపాయలను బోనస్ రూపం లో రైతుల ఖాతలలో జమచేయటం జరిగినది అని తెలియజేసారు, అలాగే ప్రభుత్వ మద్దతు దర"ఏ" గ్రేడ్ కు రూ. 2320/ అలాగే"బి" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/ లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/ క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17 లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. రైతులు కూడ సిబ్బందికి సహకారించాలని కొరినారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, తినివీ పి నవ్యా, సంఘ సెక్రెటరి పండ్ల సారయ్య, రైతులు గొట్టిపర్తి వెంకటేశ్వర్ రావు, మేరెడ్డి జానార్ధన్ రెడ్డి,బొళ్ళ లక్ష్మారెడ్డి, యాల్లాపుల ఉపేందర్, ఆకుతోట అంజనేయులు, కళ్లెం సత్యనారయణ, కుందురు గోపాల్ రెడ్డి, తరాల కుమార్, బొళ్ళ ప్రభాకర్ రెడ్డి, సురెంధర్ రెడ్డి, భాదావత్ మూర్తి తదితర రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం



పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 - (ప్రభాతవార్త):

గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాలుగా పరిష్కారంగాని అనేక ఉపాధ్యాయుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సర కాలంలోనే అనేక సమస్యలకు పరిష్కారం లభించిందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5 వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభల్లో గౌరవ అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు, కొత్త టీచర్ల నియామకం వెంటి చర్యలు చేపట్టిందన్నారు. అపరిష్కృతంగా వున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పారుపల్లి నాగేశ్వరరావు, పద్మలత, రాజు, కిషోర్ సింగ్, నంది కృష్ణ, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, తంగెళ్ళ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి



అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వినాయకపురం శివారు ఎర్రగుంటపల్లి ఆదివాసీ ఇతర పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించి వారి సమస్యను పరిష్కరించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జాతీయ నాయకులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఎర్రగుంటపల్లిలో గత 26రోజులుగా ఆందోళన చేస్తున్న ఆదివాసీలు, ఇతర పేదల పోరాటానికి పార్టీ తరపున సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ పేదలు నిర్మించుకున్న పాకలను అటవీశాఖవారు దుర్మార్గంగా పడగొట్టి సామాన్య ప్రజలు నివసించే హక్కులను కాలరాచారన్నారు. అదే విధంగా పేదలకు బెదిరింపులకు గురిచేస్తున్నారని ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, నూప భాస్కర్, వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున, కంగాల వెంకటేశు, కంగాల భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఇజిఎస్ బహిరంగ చర్చావేదిక

### ఏడాది పనులపై 15వ విడత సామాజిక తనిఖీ




దమ్మపేట, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధిహామీ పథకం బహిరంగ చర్చావేదిక కార్యక్రమం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గాను మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా జరిగిన పనులపై మండల ప్రత్యేక అధికారి రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఇందుకు గాను మండలంలో నవంబర్ 25 నుండి డిసెంబర్ 8వ తేదీ వరకూ మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో రూ.4,76,12,703లు( వేతనాల ఖర్చు రూ.4,43,80,373+ సామగ్రి ఖర్చు రూ.32,33,330)ల పనులపై సామాజిక తనిఖీ చేసిన నివేదికలపై చర్చించారు. ఈ తనిఖీల్లో కొన్ని అసంపూర్తి పనులను పర్యవేక్షించి వాటిని పునరుద్ధరించారు. అదే విధంగా 62 మందికి కొత్తగా జాబ్‌కార్డులు ఇచ్చారు. ఇదిలా ఉండగా రిజిస్టర్‌లు సరిగా నిర్వహించని, మస్టర్‌లలో దిద్దుళ్ళు ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు, ఫెనాల్టీలు, రికవరీలు కలిపి రూ.22,506లను ప్రిసైడింగ్ అధికారి ఎస్ రవి రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి రవీంద్రరెడ్డి, ఎపిఒ సుధాకర్, ఎంపిఒ పి రామారావు, విజిలెన్స్ అధికారి రమణారావు, అంబుడ్స్‌మెన్ నాగప్రసాద్, ఎస్ఆర్‌పి చెన్నకేశవులు, సాయి జ్ఞానేందర్, గోపాలరావు, ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, రైతులు, కూలీలు తదతరులు పాల్గొన్నారు.

# సింగరాయపాలెంలో సిపిఎం మహాసభ ఏర్పాట్లు పరిశీలన..

**కొణిజర్ల డిసెంబర్ 09 ప్రభాత వార్త :** సిపిఎం వైరా డివిజన్ 3వ మహాసభ ఈనెల 11న కొణిజర్ల మండల పరిధిలో సింగరాయపాలెం గ్రామంలో ఘనంగా జరగబోతున్నాయి. మహాసభల ఏర్పాట్లను సోమవారం సింగరాయపాలెంలో ..సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సంకర సుధాకర్, ఆహ్వాన సంఘం కార్యదర్శి పార్టీ మండల నాయకుడు దొడ్డపనేని కృష్ణార్జున రావు, షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ దొడ్డపనేని జ్యోతి, వడ్లమూడి నాగేశ్వరరావు, రోషన్ బేగ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా భూక్యా



వీరభద్రం మాట్లాడుతూ మహాసభ సందర్భంగా గ్రామంలో ఉదయం ప్రజా సంస్కృతి సంప్రదాయాలతో ర్యాలీ ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు. ..మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శులుగా సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సభ ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మహాసభ విజయవంతం కోసం సహకరిస్తున్నా గ్రామ ప్రజలకు అభినందనలు తెలియచేశారు. గ్రామంలో అలంకరణ పార్టీ జెండాలు, తోరణాలతో, గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎరుపు మయంగా మారింది, కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు ఖాసిం బేగ్, తీగల వెంకటి, శంభోష్ తదితరులు పాల్గొన్నారు.

# మినహాయింపు లేకుండా ప్రభుత్వం రుణమాఫీ పూర్తి చేయాలి..

**కొణిజర్ల డిసెంబర్ 09 ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి మినహాయింపు లేకుండా బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నాలుగు విడతలు రుణమాఫీ లో ఏభై శాతం కూడా ఖమ్మం జిల్లా లో రైతు రుణమాఫీ కాలేదు అని బొంతు రాంబాబు అన్నారు. రైతు రుణమాఫీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైతులు ముఖ్యమంత్రి కి లేఖలు వ్రాయడం తో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు కు వినతి పత్రాలు అందించాలి అని కోరారు. ఖమ్మం జిల్లాలో లక్ష మంది



రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు,లక్ష రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా నే రెండు లక్షల రూపాయలు లోపు రైతు రుణమాఫీ పూర్తి అయింది అని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం వాస్తవాలు మరుగున పేర్చే ప్రయత్నం అన్నారు, ఆర్థిక,వ్యవసాయ శాఖ మంత్రుల స్వంత జిల్లాలో రుణమాఫీ నలభై శాతం ఉంటే ఇతర జిల్లాల్లో రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని సూచించారు, బ్యాంకు లో పంట రుణం ఉండి మరణించిన రైతులకు, గతం లో పట్టాదార్ పాస్ పుస్తకం ఉండి తాజాగా పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయడం లేదని ఏలాంటి మినహాయింపు లేకుండా రైతుల వ్యవసాయ రుణాలు రెండు లక్షల రూపాయలు వరకు మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు . రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబరావు, మండల కార్యదర్శి ఎర్రమల మాధవరెడ్డి, గోపవరం సొసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య,చల్లా నారాయణ, ఎస్ కె అఫ్జల్, వద్దే శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కారేపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీకి నష్టం వస్తుందని తెలిసిన ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు లు అన్నారు . మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు నేతలు కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో శాసనసభ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతల మాటలను విశ్వసించి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది పూర్తయ్యిందని. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. రైతు రుణమాఫీ హామీ కూడా దాదాపుగా పూర్తయ్యిందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ కూడా అమలవుతోందన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పే వ్యక్తులు కారన్నారు.గుగులోత్ భీముడునాయక్,సురేందర్ మనియర్, దారావత్ భద్రు నాయక్, మేదరి వీరప్రతాప్(టోనీ), కారేపల్లిటౌన్ అధ్యక్షులు పొలాగాని శ్రీనివాస్, సొసైటి డైరెక్టర్ అడ్డగోడ ఐల్లయ్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కడియాలసుధాకర్,మైనారిటీ నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు హనీఫ్, తాజుద్దీన్, షేరు, గుగులోత్ భగవాన్ దాస్, బానోత్ రాంచందర్, వాంకుడోత్ గోపాల్ నాయక్,బోడ సెట్రాం, శ్రీనివాస్, యకూబ్,గుగులోత్ హచ్చు,వాంకుడోత్ నక్ర, మంగీలాల్,నునవత్ వస్రం, నవీన్,తాడ్వాయిరాములు, కళ్యాణ్ అంగోత్ రాందాస్, తాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డుతో ముడిపెట్టవద్దు

## రేషన్ కార్డుల జారీ పక్రియ వెంటనే చేపట్టాలిఐద్వా

**కారేపల్లి : డిసెంబర్ 9 ప్రభాతవార్త**

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు రేషన్ కార్డులతో ముడి పెట్టకుండా అర్హులను గుర్తించాలని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. సోమవారం మాణిక్యారం, గాంధీనగర్, కారేపల్లి గ్రామాల్లో చౌక దుకాణాలలో 14 రకాల వస్తువులు పంపిణీ చేయాలని సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ 10 ఏండ్లుగా రేషన్



కార్డుల జారీ జరగలేదని, అప్పటి రేషన్ కార్డులలో చాలా మార్పులు, చేర్పులు ఉన్నాయన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పక్కనపెట్టి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం లబ్ధిదారుల ఎంపిక చేపట్టటం ఎంత వరకు సమంజసమన్నారు. మహిళల పేరుతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానంటున్నారని వివాహాలు జరిగి రేషన్ కార్డు లేని వారు, కార్డులలో పేర్లు లేని వారు ఎందరో అర్హులు ఇందిరమ్మ ఇండ్లకు దూరం అవుతారన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ పక్రియను వెంటనే చేపట్టాలని రేషన్ షాపుల ద్వారా కేరళ రాష్ట్ర తరహాలో 14 రకాల నిత్యావసరవ వస్తువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యురాళ్ళు మేకల స్వరూపరాణి, పోతర్ల సునిత, బూసరాజు నాగమణి, కేసగాని నీలిమ, పాయం వరలక్ష్మి, చల్ల మల్లమ్మ, రేపాకుల సుగుణమ్మ, ఈసం లక్ష్మి, కె.రమ్య, కళావతి, సాయమ్మ, మోనిక, సుభద్ర, జ్యోతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# యువకులకు క్రీడా సామాగ్రి అందజేత

**కారేపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కారేపల్లి లో గల పెద్దమ్మ గద్ద బజార్ కు చెందిన



పలువురు యువకులకు సోమవారం బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 6000 రూపాయల విలువైన షటిల్ కిట్లు ప్రవీణ్ బ్యాట్లు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, అందుకే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు. తమపై అభిమానంతో క్రీడా సామాగ్రి అందజేసిన షేక్ గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లా ఖాన్ సద్దాం హుస్సేన్ అబ్దుల్ వహీద్ తురక రవి పెద్ద చెరువు అధ్యక్షుడు తురుక సాంబ మాజీ వార్డు నెంబర్ పాలిక రమేష్ సందీప్ ఐలయ్య ఫిరోజ్ పెద్దమ్మ గద్ద బజార్ యువత పాల్గొన్నారు.

# మాభూమి మాకిప్పించి న్యాయం చేయండి

**కారేపల్లి , డిసెంబర్ 9 : ప్రభాతవార్త**

మాభూమి మాకిప్పించి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సింగరేణి మండలానికి చెందిన బాధితురాలు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మోకాళ్ళ గుంపు గ్రామానికి చెందిన మోకాళ్ళ సమ్మక్క భూమి ఆక్రమణ పై సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేశారు. దీనికి సంబంధించి బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. తన మామ, భర్త ద్వారా వారసత్వంలో సంక్రమించిన భూమిని గ్రామానికి చెందిన మల్లీశ్వరి అనే మహిళ ఆక్రమించుకుందన్నారు. తనకు సంబంధించిన భూమిని ఎవరూ లేని సమయంలో పాత ఇల్లు కూలగొట్టి వ్యవసాయం చేసుకుంటున్నారు అన్నారు. మేము ఇల్లు కట్టుకునేందుకు వెళ్ళగా తిరిగి మా పైన కేసులు పెట్టారని, క్షేత్రస్థాయిలో విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**వైరా, డిసెంబర్09,ప్రభాతవార్త:**



స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల షారోన్ మినిస్ట్రీ చర్చి నందు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైరా ఫాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్స్ అధ్యక్షుడు బి.స్టీవెన్ ప్రేమ్‌సన్ మాటానడుతూ ప్రేమ శాంతి సంతోషాలకు చిహ్నం క్రిస్మస్ పండుగ అన్నారు. యేసయ్యకు మహిమకరంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మానవుల పాప పరిహార నిమిత్తం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని ప్రతిఒక్కరూ బైబిల్ గ్రంథంలో అంశాలను చదివి వాటిని పాటించాలన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ కమిటీ గౌరవ అధ్యక్షులు చిలక చిన్న కోటయ్య, మోదుగు యెహోషువ, అజరయ్య, వైస్ ప్రెసిడెంట్ మోదుగు వినోద్‌కుమార్, ట్రెజరర్ రూఫస్‌బాబు, జాయింట్ సెక్రటరీ కన్నెగంటి యెషయా, మండల ఫాస్టర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే

సత్తుపల్లి డిసెంబర్ 9 ప్రభాత వా ర్త

కాంగ్రెస్ ప్రభుత్వం యాడాదికాలంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులపై శాసనసభ శీతాకాలపు సమావేశం తొలి రోజు సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ 2009న ఇదే రోజు బీజం వేసిన సందర్భంగా ఏఐ సి సి అధినేత్రి ఎంపీ సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా సచివాలయం ఆవరణలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటుకు రాజకీయాలకతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఎం ప్రవేశపెట్టిన తీర్మానానికి ఎమ్మెల్యే



ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అయినా రైతులకు రెండు లక్షల రుణమాఫీ సన్న ధాన్యం కు కింటాకు రూ500 లు బోనస్ 55,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం గురించి మాట్లాడుతుంటే ప్రతిపక్ష బిజెపి వాళ్లు అడ్డు తగలడటంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సభలో సభ్యత సంస్కారంతో ప్రజా ప్రతినిధులు మాట్లాడేటప్పుడు వినాలి తప్ప ఈ విధంగా ఎదురు తిరగటం సభ్యత కాదని ప్రతిపక్ష సభ్యులకు హితవు పలికారు. తాను తొలిసారిగా సభలోకి వచ్చిన మహిళా ఎమ్మెల్యే నని మీరు మాట్లాడేటప్పుడు మేము విన్నామని మరి మేము మాట్లాడేటప్పుడు మీరు వినాలని ప్రతిపక్ష సభ్యులకు ఎమ్మెల్యే రాగమయి సవాల్ విసిరారు.

# బొగ్గు లోడింగ్ తో రోడ్ ఎక్కిన లారీలు

## ఎమ్మెల్యే కృషితో లారీలకు లోడింగ్ అనుమతి

సత్తుపల్లి డిసెంబరు 9 ప్రభాతవా ర్త

దాదాపు ఏడాది కాలం నుంచి లారీలకు లోడింగ్ లేక ఇబ్బంది పడుతున్న లారీ యజమానులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ మార్గ కృషితో ఎట్టకేలకు లారీలకు బొగ్గు రవాణా చేయుటకు అనుమతి రావడంతో లారీయజమానులు గాలి పీల్చుకున్నారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల కోసం తమ భూములను అతి తక్కువ రేట్లకు ఇచ్చి సింగరేణి వస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయోగాలు ఉంటాయని ఆశతో లారీలు కొనుగోలు చేసుకుని యజమానులు కొంతకాలం బొగ్గు రవాణా చేశారు. బొగ్గు రవాణాకు రైల్వే లైన్ ఏర్పాటు చేయడం దీని ద్వారా ఉత్పత్తి అయ్యే బొగ్గును రవాణా చేయటంతో లారీలు కొనుగోలు చేసుకున్నా యజమానులకు లోడింగ్ లేక నెల నెలవాటికి కట్టాల్సి న ఈఎంఐలు కట్టలేక లారీయజమాల్లో నానా అవస్థలు పడ్డారు.



లారీ యజమానుల అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్ రెడ్డి పలువురు యజమానుల సింగరేణి అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయేటప్పటికి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లా దృష్టికి తీసుకెళ్లడంతో వీరు సింగరేణి సిఎండి బలరాం నాయక్ దగ్గరకెళ్ళి లారీ యజమానులు లోడింగ్ లేక ఇబ్బంది పడుతున్న తీరును స్వయంగా మాట్లాడి ఎట్టకేలకు బొగ్గు లోడింగ్ కు అనుమతులు తీసుకొచ్చారు. కిష్టారం ఓపెన్ కాస్ట్ నుండి నిత్యం 5000 నుండి 8000 వేల టన్నులు బొగ్గు చొప్పున కాకినాడ పోర్టుకు లారీల ద్వారా రవాణా చేయుటకు సింగరేణి సంస్థ అనుమతులు ఇచ్చింది. లారీలకు బొగ్గు లోడింగ్ ప్రక్రియ సోమవారం నుండి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ప్రాజెక్టుఅధికారి ఎం.వి నరసింహారావు లారీ యజమానుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రావి నాగేశ్వరరావు కొండపల్లి రమేష్ రెడ్ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. లారీలకు లోడింగ్ అనుమతులు తీసుకొచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానందు సింగరేణి పిఒ నరసింహారావు లకులారీ యజమానుల అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు ఉడత నేని అప్పారావు గాదే చెన్నారావు కమల్ పాషా లతోపాటు లారీ యజమానులు సింగరేణి అధికారులు హాజరైన వారిలో ఉన్నారు. బొగ్గు రవాణాకు అనుమతులు రావడంతో నిత్యం ఇక్కడ నుంచి కాకినాడ ఓడరేవుకు 200 లారీలు వరకు తిరిగే అవకాశం ఉండటంతో లారీ యజమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ హామీలు అమలు చెయ్యాలి : బిజెపి

సత్తుపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రంలోఅధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చెయ్యాలని చేసేంతవరకు ప్రజల తర పున పోరాడుతామని ఖమ్మం బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వ రరావు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనా రాయణ పార్లమెంటు కు పోటీ చేసిన తాండ్ర వినోద్ రావులు పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన లక్ష్మీ ప్రసన్న హాల్లో సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలో 66 మోసాలు అనే



నినాదంతో గల చార్జి సీటుపైబీజేపీ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేయటం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేషన్ కార్డులు ఇస్తామని ఒక్క కార్డు ఇవ్వలేదని, ఉచిత బస్సులు ప్రయాణం పేరుతో బస్సులు సంఖ్య తగ్గించారని , ప్రియాంక గాంధీతో సత్తుపల్లి జిల్లా చేస్తానని వాగ్దానం చేయించి అది నెరవేర్చలేదని, సింగరేణి బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని, తదితరఇచ్చిన హామీలు అమలు చేయలేదని వీటన్నిటిని అమలు అయ్యేంతవరకు ప్రజల తరపున పోరాడుతామని నంబూరి రామలింగేశ్వర రావు సత్యనారాయణ వినోద్ రావులు అన్నారు. ఈ సమావేశంలో భాస్కర్ ని ఈరం రాజు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా నాయుడు రాఘవరావు మట్టా మండల పార్టీ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ పలు మండలాల పార్టీ అధ్యక్షులు హాజరైన వారిలో ఉన్నారు.

# సర్పంచ్ల అరెస్ట్ అప్రజాస్వామికం- సిపిఎం

తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త

తల్లాడ మండల కేంద్రంలో ఉన్న సర్పంచ్లు తమ పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ల జేఏసి నిర్ణయం మేరకు హైద్రాబాద్ బయలుదేరిన తల్లాడ మండల పరిధిలో ఉన్న సర్పంచలను ముందస్తుగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని సిపిఎం మండల కమిటీ ఖండించింది. సర్పంచ్ల పదవీకాలం ముగిసి 11 నెలలు అయినా ఇంత వరకు వారు అనేక వోట్లు అప్పులు తెచ్చి గ్రామపంచాయితీ అభివృద్ధికి పెట్టిన నిధులను విడుదల చేయాలని పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళినా సమస్యలు పరిష్కరించకపోగా నిరసనకు పిలుపునిచ్చిన



సర్పంచ్లను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సీఎం కప్ మండల స్థాయి పోటీల నిర్వహణపై సమన్వయ సమావేశం

వేంసూర్.డిసెంబర్ 9 ప్రభాతవార్త.

ఈరోజు వేంసూర్ ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో నాగేశ్వరరావు అధ్యక్షతన ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించబోయే సీఎం కప్ మండల స్థాయి పోటీ విజయవంతం చేయుటకు సన్నాహక సమన్వయ సమావేశమును నిర్వహించడం అయినది.సీఎం కప్ 2024 లో భాగంగా గ్రామపంచాయతీ స్థాయిలో కబడ్డీ,కోకో,వాలీబాల్, ఫుట్బాల్,అట్లాటిక్స్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారితో జడ్పీహెచ్ఎస్ వేంసూర్ నందు మండల స్థాయి పోటీలో నిర్వహించబడును ఇట్టి పోటీలలో జట్లుగా తలపడే విభాగంలో ప్రథమ,ద్వితీయ బహుమతులు మరియు వ్యక్తిగతంగా పోటీపడే విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించడం జరుగుతుంది. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగేశ్వరరావు,ఎంఈఓ చల్లంచర్ల వెంకటేశ్వరరావు,ఎంపీఓ రంజిత్ కుమార్ మరియు వివిధ పాఠశాలల పీడీలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

### రోగులకు బెడ్స్ పండ్లు పంపిణీ చేసిన డాక్టర్ మట్ట






సత్తుపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలు సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మట్టా దయానందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ప్రధాన కారకులు శ్రీమతి సోనియాగాంధీ అని ఆనాడు ఆమె ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని డాక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానందు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ వసుమతి దేవి కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు కమల్ పాషా పింగళి శామ్యూల్ కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి కాంగ్రెస్ నాయకులు ఆస్పటల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

## టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో హితేష్ అత్యున్నత ప్రతిభ

తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త



కేరళ రాజధాని త్రివేండ్రంలో ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగిన యూటిటి జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో దివంగత కెఎస్ఎం విద్యాసంస్థల అధినేత కోటగిరి రంగారావు మనుమడు కోటగిరి హితేష్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్లో 3వ ర్యాంక్ సాధించి తల్లాడ ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేశారు. బాలభారతి విద్యాలయంకు చెందిన కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తనయుడు ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ ఆటల్లో పాల్గొని మంచి ర్యాంక్ తెచ్చాడు. ఈ సందర్భంగా టేబుల్ టెన్నిస్ ప్రధాన కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ హితేష్ సాధించిన ఘనత మాకు ఎంతో గర్వకారణం అన్నారు. ఘన విజయం సాధించిన హితేష్‌ను ఎంఈఓ దామోదర ప్రసాద్, కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, ఏట యాజమనేని శశాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# రూ.2లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

**-సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ డిమాండ్**

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షలు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల సిపిఎం కార్యాలయం నందు పార్టీ మండల నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన మండల సిపిఎం కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2లక్షలు రుణమాఫీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. రైతులను మభ్య పెట్టేందుకే ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిందని ఆయన విమర్శించారు. మండల వ్యాప్తంగా రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ జరగకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం రుణమాఫీ తక్షణమే అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన చెప్పారు. ఈ నెల 14వ తేదీన జిల్లా కల్టక్టరేట్ వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన, ధర్నా ఆంధోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. అలాగే, ఈ నెల 12వ తేదీన ఖమ్మం రూరల్ మండలం లోని ఏదులాపురం గ్రామ నందు జరుగనున్న సిపిఎం పాలేరు నియోజకవర్గం డివిజన్ మహసభకు ప్రతినిధులు సకాలంలో హజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, బెల్లం లక్ష్మీ, కట్టెకోల వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, ఇంటూరి అశోక్, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, కూరపాటి ప్రసాదు, బొడ్డు మధు, దుగ్గి నర్సింహరావు, రాసాల నవీన్, పెద్దిరాజు నర్సయ్య, బలుసు ప్రమీల పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# యాంత్రీకరణతో చెరకు సాగు ఎంతో లాభదాయకం

**-మధుకాన్ షుగర్స్ అధికారులు వెల్లడి**

**-చెరకు రైతులకు యాంత్రీకరణ పై మధుకాన్ షుగర్స్ అవగాహన**

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*



మనుషుల మీద ఆధారపడి వ్యవసాయ పనులు చేయకుండా యాంత్రీకరణను వినియోగించుకుని చెరకు సాగు చేయడం వలన రైతులకు ఎంతో లాభదాయంగా ఉంటుందని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధికారులు వెల్లడించారు. మధుకాన్ షుగర్స్ ఆధ్వర్యంలో సోమవారం బోదులబండ, మండ్రాజుపల్లికొత్తూరు గ్రామాలలోని చెరకు రైతులకు చెరకు సాగులో యాంత్రీకరణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోదులబండ గ్రామంలోని రైతు కట్టెకోల సుధాకర్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రం నందు కోయంబత్తూర్ నుండి కొత్తగా కొనుగోలు చేసి తెచ్చిన సీడ్లింగ్ ప్లాంటర్ యంత్రం సహాయంతో దూరపు చాళ్ళ పద్దతిలో చెరకు నాటి రైతులకు అవగాహన కల్పించారు. ఈ యంత్రం సహాయంతో ట్రాక్టర్‌ను ఉపయోగించి 4గురు కూలీలతో ఒక రోజులో 5 లేక 7 ఎకరాలలో చెరకు ప్లాంటేషన్ చేయవచ్చని చెప్పారు. దీని వలన సమయం ఆదా కావడమే కాక కూలీల ఖర్చును ఒక ఎకరానికి రూ.వెయ్యితో పూర్తి చేయవచ్చునని వారు చెప్పారు. అలాగే, మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామం లోని రైతు సూరపనేని రామకృష్ణకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో దూరపు చాళ్ళ పద్దతిలో జనవరి-24 మాసంలో నాటిన చెరకును తమిళనాడు రాష్ట్రం నుండి తీసుకు వచ్చిన యంత్రాలతో చెరకును నరిస్తున్నారు. ఈ యంత్రం సహాయంతో ఒక రోజులో 100 నుండి 120 టన్నుల వరకు చెరకు నరికి ఫ్యాక్టరీకి సరఫరా చేయవచ్చునని వారు చెప్పారు. దీని వలన ఒక రోజులో 2.00 -2.50 ఎకరాలలో చెరకు హార్వెస్ట్ చేయవచ్చు. అదే కూలీలతో అయితే ఒక ఎకరంలో చెరకు నాటుటకు కనీసం 3 రోజుల సమయం పడుతుంది. కూలీల రేటు స్థిరంగా ఉండదని వారు చెప్పారు. అదే యంత్రాలతో చెరకు నరికించుకుంటే ఫ్యాక్టరీ ఓపెనింగ్‌లో ఏధర నిర్దారిస్తారో అదే ధర ఫ్యాక్టరీ క్రషింగ్ పూర్తి అయ్యే వరకు ఉంటుందని వారు చెప్పారు. మధుకాన్ షుగర్స్ చేపట్టిన యాంత్రీకరణ పద్దతులను చెరకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోదులబండ, మండ్రాజుపల్లికొత్తూరు గ్రామాలకు చెందిన చెరకు రైతులు, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు



*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*

ఇటీవల నేలకొండపల్లి గ్రామంలో దారుణ హత్యకు గురైన వృద్ద దంపతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి దంపతుల మృతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత మృతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి దంపతుల చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుమారుడు యర్ర నరేష్, మృతుడి సోదరుడు యర్ర రమేష్‌ను ఆయన పరామర్శించారు. మృతుల కుటంబానికి ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త రమేష్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు మాటూరి సుబ్రమణ్యం, దోసపాటి అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*



తమ పెండింగ్ బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మండలం లోని పలువురు తాజా మాజీ సర్పంచ్‌లును సోమవారం ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో నేలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, అమ్మగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండు సతీష్, మండల సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి, మంగాపురంతండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, సుర్దేపల్లి మాజీ సర్పంచ్ తోళ్ళ వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ నాయకుడు అనగాని నర్సింహరావు ఉన్నారు.

# భక్తరామదాసు మందిరంలో భజనలు, కీర్తనలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*



భక్తరామదాసు జన్మనక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లి లోని భక్తరామదాసు (కంచర్ల గోపన్న) ధ్యాన మందిరం నందు సోమవారం రెండు తెలుగు రాష్ట్రాల సొసైటి అధ్యక్షుడు సిద్దేశ్వరస్వామి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంకు చెందిన శ్రీరామాంజనేయ భజన మండలి భక్తబృందం భక్తుల చేత భజనలు, కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ భజన మండలి అధ్యక్షులు సింధు, ఉపాధ్యక్షులు మంజుల, సభ్యులు సమత, సునీత, రమా, రాజక్క, రజిత, కమల, కోమల, రాజమణి, బుచ్చక్క, వనక్క, కళావతి, రాధ, నేలకొండపల్లి, అజయ్‌తండా, చెరువుమాధారం గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు కొత్త రాణి, తేజావత్ శివాజీ, భూక్య జ్యోతి, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

**-మాజీ ఎంపిపి రచ్చ నర్సింహరావు పిలుపు**



*నేలకొండపల్లి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):*

సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి ఎరదేశీ పుల్లయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మాజీ ఎంపిపి, సిపిఎం మండల నాయకుడు రచ్చ నర్సింహరావు పిలుపు నిచ్చారు. సోమవారం చెరువుమాధారం గ్రామం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎరదేశీ పుల్లయ్య సంస్మరణసభ మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎరదేశీ పుల్లయ్య చిత్రపటం వద్ద సిపిఎం నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఎరదేశీ పుల్లయ్య సిపిఎం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమయస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ది కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, కూరపాటి ప్రసాదు, పెద్దిరాజు నరసయ్య, బొడ్డు మధు, రాసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా ప్రజావాణి కార్యక్రమం

*కూసుమంచి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) :*



ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత పకడ్బందీగా ప్రజావాణి నిర్వహణ చూస్తేనే తేటతెల్లమవుతుందని బీజేపీ జిల్లానాయకుడుకుగుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ది పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించడలేదని ఫిర్యాదు చేయడానికి ఆయన తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లగా విస్తుపోయే నిజాలు ఎదురైనట్లు తెలిపారు. సుమారు ఉదయం 11గంటల 15 నిమిషాలు సమయం అవుతున్నా అధికారులు ఒక్క తహసీల్దార్ తప్ప ఎవరూ హాజరు కాకపోవడంతో పలు సమస్యలపై వినతులు ఇచ్చేందుకు వచ్చిన మండల ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ విషయంపైఉపేందర్‌రెడ్డి తహసీల్దార్‌కు అధికారుల గైర్హాజరుపై ఫిర్యాదు చేయగా సమయానికి రాని అధికారులందరికీ ఈ రోజు హాజరుకానట్లు వారందరికీ తెలియపరిచి చర్యలు తీసుకుంటామని, మరలా అలా జరగకుండా చూసుకుంటామని తెలిపినట్లు తెలిపారు. అనంతరం ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అధికారులు ప్రజావాణి పట్ల బాధ్యతారాహిత్యంగా ఉంటే ప్రజలు ఎవరికి చెప్పుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలోనే అధికారులు సమయపాలన పాటించకుంటే ఇక మారుమూల మండలకేంద్రాలలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలేరునుంచి గెలిచి రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో పిట్టల వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

**ఖమ్మం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లో 9 ఎకరాల 36 గుంటల





భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని, తన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## మావోల బంద్ పిలుపుతో ముమ్మరంగా వాహన తనిఖీలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

మావోయిస్టులు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పలు కూడళ్ళ వద్ద పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. మండల పరిధిలోని సీతానగరం, బండిరేవు, పెద్దనల్లబెల్లి, ములకపాడు, తదితర గ్రామాల్లో వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను వివరాలను ఆరా తీసారు. ఈ వాహన తనిఖీల్లో దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది, 141 బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుక్షణం అప్రమత్తతో ఉండాలి

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన రక్షణ తనిఖీ బృదం కన్వీనర్ జీఎం(ఈఅండ్ఎం) ఎన్. దామోదర్‌రావు**

**-అకట్టుకున్న "రక్షణే శ్రీరామరక్ష" నాటిక**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్09**

పని ప్రదేశంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని రక్షణ తనిఖీ బృదం కన్వీనర్ జీఎం(ఈఅండ్ఎం) ఎన్.దామోదర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా వర్క్‌షాపును సందర్శించి రక్షణ చర్యలపై తననిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అప్రమత్తతో ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ప్రతి ప్రమాదం వెనుక ఒక నిర్లక్ష్యం ఉంటుందన్నారు. తొలుత ఏరియా వర్క్‌షాప్ కళాకారులు వేముల శ్రీని




వాస్, వి.ఆదినారాయణల రచన, దర్శ కత్వంలో ప్రదర్శించిన "రక్షణే శ్రీరామరక్షా" అనే నాటిక అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా గుండె పోటు వచ్చినప్పుడు ప్రాణాపాయం నుండి తప్పించేందుకు నిర్వహించే ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ ప్రదర్శన అందరిలో అవ గాహన పెంచేవిధంగా సభ్యులు డెమో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు, రక్షణ తనిఖీ బృందం సభ్యులు అప్పారావు, నరేంద్రకుమార్, డాక్టర్ రాజ్‌కు మార్, నాగసాయి సందీప్, కోదండరాం, మధన్ గోపాల్, ఏరియా అధికారులు, సింగరేణి కళాకారులు, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

# భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత





**-ఆంధ్ర టూ ఛత్తీస్‌ఘడ్ వయా తెలంగాణ**

**-లారీలో తరలిస్తుండగా వెంబడించి పట్టుకున్న సివిల్‌సప్లై అధికారులు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో సోమవారం ఉదయం తెల్లవారు జామున పీడీఎస్ బియ్యం పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే పట్ట ణంలోని గోదావరి వంతెన వద్ద ఉన్న చెక్ పోస్టు నందు సివిల్‌సప్లై డిప్యూ టీ తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక లారీ అతివేగంగా వస్తూ తనిఖీలు చేయ డానికి అధికారులు ఆపినా ఆగకుండా వెళ్ళింది. దీంతో వెంటనే స్పందించిన అధికారులు లారీను వెంబడించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆపి లారీను తనిఖీ చేశారు. లారీ ఆంధ్ర ప్రాంతంకు పీడీఎస్ బియ్యంతో బయలు దేరి భద్రాచలం మీదుగా ఛత్తీస్‌ఘడ్‌కు వెళ్తున్నట్లు డీటీ శ్రీనివాస్ తెలియజేశారు. ఇట్టి పీడీఎస్ బియ్యానికి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో సంబంధిత లారీపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. లారీని స్థానిక జీసీసీ స్టాక్ పాయింట్‌కు తరలించారు. లారీను పోలీసుస్టేషన్‌కు తరలించి అప్పగించారు.




పట్టుబడిన లారీ ఛత్తీస్‌ఘడ్‌కు చెందిందని దీని నెంబర్ సీజీ04పీఎన్4289గా గుర్తించారు. పట్టుబడిన బియ్యం 285 క్వింటాళ్ళు ఉన్నట్లు నిర్ధారించారు. దీని విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి బియ్యాన్ని ఎక్కడి నుంచి తీసుకుని వస్తున్నారన్నది దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

**సర్వే పని తీరును పరిశీలించిన ఎంపీ ఓ సునీల్ శర్మ**

**బూర్గంపహాడ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు సర్వే బూర్గం పహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు గ్రామంలో సోమవారం ప్రారంభించారు . ఈ సర్వేను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల పరిషత్ పంచాయతీ అధికారి సునీల్ శర్మ పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలయ్య కు మొబైల్ యాప్ లో సర్వే పనితీరుపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరా మహిళ నిర్మాణానికి సంబంధించి యాప్ ద్వారా సర్వే నిర్వహించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి స్థానిక సెక్రటరీలను బాధ్యులుగా చేశారని అన్నారు సెక్రటరీ యాప్ ద్వారా ప్రజాపాలనాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను నమోదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు . ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సర్వే చేసి మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ పాల్గొన్నారు

## భద్రాద్రి దేవస్థానంలో ప్రజావిజయోత్సవాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ, ధర్మా దాయ శాఖ ఆదేశాలనుసారం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్స వాలను పురస్కరించుకొని డిసెంబర్ ఒకటి నుంచి నేటి వరకు భద్రాచల దేవస్థానంలోని చిత్రకూట మండపంలో సాంస్కృతి కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం మేళతాళాలు, కోలాట నృత్యాల నడుమ కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో దేవస్థాన యంత్రాంగం గిరి ప్రదక్షణ గావించారు. అనంతరం గోశాలలోని గోవులకు గోపూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఈ తొమ్మిది రోజులు సాంస్కృతిక కార్యక్రమంలో నృత్య ప్రదర్శన అందించిన స్థానిక బాల బాలికలకు ,అలాగే పాల్వంచ మణుగూరు నుంచి వచ్చినటువంటి బాలికలకు సైతం భద్రాచల రామచంద్రమూర్తి అనుగ్రహం అందాలని ఆకాంక్షిస్తూ ఈవో ఎల్ రమాదేవి వారందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఈ రవీంద్రనాథ్, ఏఈవోలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ,పర్యవేక్షకులు సాయిబాబా, కిషోర్, అరుణ్ కుమార్, వేద పండితులు, అర్చకులు పుర ప్రముఖులు అనేకమంది విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ విడుదల



**బోనకల్. ప్రభాతవార్త,,**

ండల విద్యాశాఖ అధికారి దామాల. పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో సత్తుపల్లి నందు జిల్లా ఆరవ విద్యా మహాసభలో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కు తీర్మానాలు చేసే విధంగా కృషి చేయగలరని , మహాసభలు దిగ్విజయం కావాలని అన్నారు . కలకోట కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు ఎస్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే విధంగా , ప్రభుత్వాన్నికి అకాడమిక్ పరంగా కూడా సూచనలు చేయాలని అన్నారు యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో ఈనెల 14, 15 తేదీలలో జిల్లా మహాసభలుఘనంగా నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సి రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు మట్టా. రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ. రవి, ఉపాధ్యక్షులు దుర్గాభవాని తదితరులు హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయుల కర్తవ్యాలు అనే అంశంపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సి రెడ్డి ప్రసంగిస్తారని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు ఉద్యమాలు అనే అంశంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ.రవి ప్రసంగిస్తారని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను,సెమినార్ లను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో వారితో పాటు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, మండల ఆడిటర్ పి ,నరసింహారావు, మండల కార్యదర్శి కే. సురేష్, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగ మహేష్, శ్రీరామారావు, జి. శ్రీనివాసరావు, యం శ్రీనివాసరావు,సంఘ సభ్యులు నరేంద్ర సింహ, హరికృష్ణ, పద్మావతి, జ్యోతి, మంగతాయారు, సరస్వతి, సత్యానందం, తదితరులు ఉన్నారు .

## ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీపీటీఎఫ్ సంఘీభావం..



**కూసుమంచి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) :**

సమగ్ర శిక్షఅభియాన్ ఉద్యోగులు నేటినుంచి (మంగళవారం) తలపెట్టిన సమ్మెకు టీపీటీఎఫ్ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతున్నట్లు జిల్లా బాధ్యులు మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు కనీసవేతన చట్టం అమలుకాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెట్టిచాకిరీ విధానం అమలవుతుందని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19360మంది ఉద్యోగులు ఎస్ఎస్ఏలో పనిచేస్తున్నారని, వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కేజీబీవీ, ఎమ్మార్పీ కార్యాలయాలకు వెళ్లి ఉద్యోగులను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాబాధ్యులు నరసింహారావు, భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి భద్రు, మదనాచారి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గనులు, డిపార్ట్‌మెంట్‌లలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సమావేశాలు





### - సమీక్షా సమావేశంలో

### ఏరియా జీఎం శాలెంరాజు

**రుద్రంపూర్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులతో మల్టీ డిపార్ట్మెంట్ టీం నిర్వహణ గురించి సోమవారర కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులతో మల్టీ డిపార్ట్మెంట్ టీం నిర్వహణ, దాని యొక్క ఆవశ్యకతను తెలియజేసే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని ఉపరితల గనులు, అండర్ గ్రౌండ్స్ డిపార్ట్మెంట్లలో ఈ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేయడం జరిగింది.ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచడంలో, సంస్థను ముందుకు తీసుకుపోవడంలో వారి బాధ్యత ఎంతుందో తెలుసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్.ఓ.టు జిఎం జి.వి. కోటిరెడ్డి ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజెంట్ బి రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## 'పాలేరు శతకం' పుస్తకావిష్కరణ




**కూసుమంచి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) :**

పాలేరు పంచాయతీ కార్యాలయంలో 'పాలేరు శతకం' పుస్తకావిష్కరణ కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగినట్లు పుస్తక రచయిత వీరభద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరీష్ తెలిపారు. సోమవారం గ్రామప్రజల సమక్షంలో టీచర్లు వెంకటేశ్వర్లు, రాంభద్రయ్య విద్యార్థులు తదితరులు పాల్గొని పాలేరు శతక కాపీలను ఆవిష్కరించినట్లు వారు తెలిపారు.

# కామేపల్లి లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లో రామ్‌రెడ్డి వెంకట్ రెడ్డి భవన్ (మండల కాంగ్రెస్ కార్యాలయం)లో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సోనియా గాంధీ ప్రత్యేక చోరవ, కృషి పట్టుదల వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.సోనియా సారధ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరం ావు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం 6 గ్యారంటీలను పటిష్టంగా అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



చివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం అభినందనీయమన్నారు.పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు,ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్‌కుమార్, మండల నాయకులు అజ్మీర రామదాస్ నాయక్, నల్లమోతు వెంకటనర్సయ్య, చామంతుల విశ్వనాథం, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు, భూక్యా శ్రీరాములు, గోపి ఉపేందర్,అజ్మీర శివ, మండల మహిళా నేతలు అనురాధ, సుశీలదేవి, జక్కం పూడి వెంకటేశ్వర్లు, బానోత్ నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, మేకల మల్లిఖార్జున్, మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఆలోత్ మోహన్, భూక్యా సుమన్ నాయక్, దేవిఉపేందర్, దొడ్డిగర్ల ప్రభుదాస్, వల్లభనేని అశోక్, భూక్యా శ్రీరాములు, జర్పల శ్రీహరి పాల్గొన్నారు.

## ఈఎంటీ ప్రసాద్‌కు ప్రశంసా పత్రం అందజేత

**కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

కామేపల్లి 108 అంబులెన్స్ లో ఈఎంటీగా పనిచేస్తున్న కొండ



ప్రసాద్‌కు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ నెల్లూరి చం దన ప్రశంస ప్రతం అందజేశారు.అంబులెన్స్ ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించే ప్రసాద్ కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురంకు చెందిన గర్భిణీ మహిళ వెన్నెల స్దానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవించింది.ఆ శిశువుకు బ్రీతింగ్, ఫల్స్ లేకపోవడంతో నవజాత మగశిశువును అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా నవజాత శిశువు చలనం లేకపోవడంతో ఈఎంటీ కొండ ప్రసాద్ సమయస్ఫూర్తితో వ్యవహరించి సీపీఆర్ చేసి ప్రాణం కాపాడారు.వైద్యాధికారికి సహాయపడటంతో పాటు తన వంతుగా కృషి చేసినందుకు డాక్టర్ చందన ప్రసాద్‌ను అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు.సమయస్ఫూర్తితో సీపీఆర్ చేసి నవజాత మగ శిశువుకు జీవం పోసినందుకు వైద్య సిబ్బంది, 108 ఈఎంటీ బొల్లు లింగమూర్తి, పైలెట్లు రాయల రామారావు, పోతనబోయిన సుధాకర్‌రావు, మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు ప్రసాదును అభినందించారు.అతను వ్యవహరించిన సమయస్ఫూర్తిని బాధ్యతయుతమైన విధి నిర్వహణను వారు సోమవారం ప్రశంసించారు.

## ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ విజయవంతం



*కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తలింగాల క్రాస్ రోడ్ నుండి మండల కేంద్రమైన కామేపల్లి వరకు నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ విజయవంతమైంది.మండల కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలోని గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు భారీగా తరలివచ్చి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.పార్టీ జెండాలు, బ్యానర్లతో సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రజాపాలన ప్రభుత్వానికి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ప్రజాపాలన ప్రభుత్వంలో ఏడాది పాటు జరిగిన అభివృద్ధి సంక్షేమంతో పాటు ముఖ్యంగా 6గ్యారంటీలను వివరించారు.పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించిన ఈ భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో మండల కాంగ్రెస్‌అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు చామంతుల విశ్వనాథం, మాలోతు శంకర్, బాలు, వల్లభనేని అశోక్, దొడ్డ వేణు, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఉపేందర్ నాయక్, ఆలోత్ మోహన్, కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు



*కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
కామేపల్లి మండల పరిధిలోని మాజీ సర్పంచులను ఎస్సై బి.సాయికుమార్ సారధ్యంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.పదవీకాలంలో చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్పంచుల సంఘం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షురాలు మూడు దుర్గాజ్యోతి,ప్రధాన కార్యదర్శి జర్పుల రామారావు,సర్పంచ్‌లు రవి,జర్పుల భగవాన్,జాటోత్ జాయ్‌లూసీ తదితరులు ఉన్నారు.ముందస్తు అరెస్ట్‌లను మాజీ సర్పంచులు తీవ్రంగా నిరసించారు.అక్రమ అరెస్టులు అమానుషమన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాడుతామన్నారు.మాజీ సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ముందస్తుగా అరెస్టు చేయడం బైండోవర్‌కేసులు నమోదు చేయటం తగదని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నేత భూక్యా శ్రీను నాయక్ అన్నారు.ప్రభుత్వం నియంత ధోరణి విడనాడాలని, లేనియెడల రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## చందర్‌రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



*కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గండమాల చందర్‌రావును ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సోమవారం పరామర్శించారు.చందర్‌రావుకు హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ జరగడంతో వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అధైర్య పడోద్దని తాము అండగా ఉంటామని అభయం ఇచ్చారు.ఈ కార్యక్రమలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి కూరగాయల సాగుపై వీడియో కాన్ఫరెన్స్

*కామేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*



కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10గంటలకు రైతు నేస్తం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి సోమవారం తెలిపారు.కాన్ఫరెన్స్‌లో యాసంగి కూరగాయల సాగులో సూచనలు వంటి అంశాలపై వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అనుభవజ్ఞులైన రైతులు యాసంగి కూరగాయల సాగులో తమ అనుభవాలను తెలియజేస్తారని తెలిపారు.మండల పరిధిలో రైతులు ఈ కాన్ఫరెన్స్‌కు హాజరు కావాలని ఆమె కోరారు.

## జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ తరపున ఈ నెల 15 వ తారీఖున జరుపుచున్న జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ కు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లచే బ్రోచర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గి. రాంకుమార్ ని. వాసు రీ. కరుణాకర్ శి. జగదీశ్ దీ. బోస్ దీ. భాగ్యరాజ్ దీ. గంగాధర్‌లు పాల్గొనానరు.

## విపక్షాలను మీరు గౌరవించారా...? - త్యాగం ఏ ఒక్కరి సొంతం కాదు

*కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు మీరు విపక్షాలను గౌరవించి వారి అభిప్రాయాలను సేకరించారా అని ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎసు శాసనసభలో సిపిఐ నేత కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. మీరు ఇప్పుడు అధికారంలో లేరు మీ భావనకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండవని మీరు గ్రహించాలని ఆయన సూచించారు. శాసనసభలో సోమవారం కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వం మారిందని ప్రస్తుత ప్రభుత్వానికి ప్రత్యేకమైన ఆకాంక్షలు, అభిప్రాయాలు ఉంటాయని అందుకు అనుగుణంగా పాలన సాగుతుందని కూనంనేని తెలిపాడు. అధికారంలో ఉన్నప్పుడు విపక్షాలను మరిచి ఇప్పుడు విపక్షంలో ఉన్నప్పుడు విపక్షాలను గౌరవించాలని కోరుకోవడం పొరపాటన్నారు. తెలంగాణ సాధనకు సంబంధించి త్యాగం ఏ ఒక్కరి సొత్తు కాదని తెలంగాణ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అనేక మంది వారి వారి స్థాయిల్లో త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. తాను ఏడు రోజులు జైలులో ఉండి కూడా నిరాహార దీక్ష చేశానని 700 కిలో మీటర్లు పాదయాత్ర చేశానని ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం తనతో కలిసి కొంత దూరం నడిచారని ఆయన తెలిపారు. పొన్నం ప్రభాకర్ పార్లమెంటులో వాదిస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు లాంటి వారు పదవులను త్యాగం చేసి ఆందోళన బాటపట్టారని కూనంనేని తెలిపారు. తమ కార్మిక సంఘం ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఉన్న సింగరేణిలోనూ, ఆర్టిసిలోనూ తెలంగాణ సాధన కోసం 45 రోజుల పాటు సమ్మె చేశామని కూనంనేని తెలిపారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం నినాదంతో పనిచేసిన కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణకు అనుకూలంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు తీర్మానం చేసిన తొలి జాతీయ పార్టీగా సిపిఐ ముందు నరుసలో నిలిచిందన్నారు. ఏబి బర్ధన్, సూరవరం సుధాకర్రెడ్డి, కె. నారాయణ లాంటి వారు తెలంగాణ పట్ల సానుకూలంగా పని చేశారని అనేక మంది నిర్బంధాలను ఎదుర్కొన్నారని, జైళ్లలో ఉన్నారని అందరి సమిష్టి కృషి, త్యాగం ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందని కూనంనేని తెలిపారు. మా పార్టీ కార్యకర్తలపై అనేక కేసులు ఉన్నాయని నూ విద్యార్థి సంఘం నేత స్టాలిన్పై వందల్లో కేసులు ఉన్నాయని సాంబశివరావు శాసనసభ వేదికగా ప్రజల దృష్టికి తీసుకు వచ్చారు. ఇంత మంది త్యాగాలు ఉన్నప్పుడు ఏ ఒక్కరి త్యాగ ఫలితంగానో తెలంగాణ రాలేదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూనంనేని మాట్లాడుతూ సామాన్యమైన రూపమే తల్లిగా ఉంటుందని నగలు, కిరిటాలు తల్లికి ప్రతిరూపం కాదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కుచ్చితమైన ఆలోచనతో వివాదం చేయడం తగదని సాంబశివరావు సూచించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన మగ్దూం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి కమ్యూనిస్టులని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని సాంబశివరావు తెలిపారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి లాంటి వారంతా కమ్యూనిస్టులే నన్నారు. బేషజాలకు, బింకాలకు పోకుండా సాయుధ తెలంగాణ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ చెబుతున్నట్లు తెలంగాణ తల్లి రూపంలోని చేయి అభయ హస్తం కాదని తల్లి పిల్లలను ఆశీర్వదించినట్లుగా ఉందని సాంబశివరావు తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై నేడు సమీక్ష

### - అధికారులు ప్రతిపాదనలతో హాజరుకావాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*
వచ్చే సంవత్సరం జనవరి 9, 10 తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు



కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం పదవ తేదీ ఉదయం 11:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనానికి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు.

## రెండో పంటకు నీటిని విడుదల చేయండి

### - ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*
కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు అదేవిధంగా పాల్వంచ మండల పరిధిలోని చింతల చెరువు ఆయకట్టు రైతులు రెండో పంటను సాగు చేసుకునేందుకు నీటిని విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. నీటి పారుదల శాఖ జిల్లా ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ అర్జున్ను సోమవారం ఆదేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండో పంట సాగుకు నీటిని విడుదల చేయడం ద్వారా రైతులు లబ్ధి పొందుతారని, రైతులు సాగుకు సన్నద్ధం కావాలని సూచించారు. నీటి విడుదల వల్ల ఎలాంటి ఇబ్బందులు, అంతరాయం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

### సర్వే పని తీరును పరిశీలించిన ఎంపీ ఓ సునీల్ శర్మ

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 9,ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు సర్వే బూర్గం పహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు గ్రామంలో సోమవారం ప్రారంభించారు . ఈ సర్వేను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల పరిషత్ పంచాయతీ అధికారి సునీల్ శర్మ పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలయ్య కు మొబైల్ యాప్ లో సర్వే పనితీరుపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా ఇందిరా మహిళ నిర్మాణానికి సంబంధించి యాప్ ద్వారా సర్వే నిర్వహించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి స్థానిక సెక్రటరీలను బాధ్యులుగా చేశారని అన్నారు సెక్రటరీ యాప్ ద్వారా ప్రజాపాలనాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను నమోదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు . ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సర్వే చేసి మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ పాల్గొన్నారు .

## సమ్మక్క సారక్క చాకలి ఐలమ్మ ప్రతిరూపాలతో తెలంగాణ తల్లి విగ్రహం పై హర్షం

బూర్గంపహాడ్, డిసెంబర్ 9,ప్రభాతవార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తెలంగాణ తల్లి విగ్రహం పోరాటాలకి ప్రతిరూపంగా ఆ సమ్మక్క సారక్క చాకలి ఐలమ్మ ప్రతిరూపమే ఈ తెలంగాణ తల్లి రూపమని అసెంబ్లీలో ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కి ఉద్యమకారులు కళాకారులు, తెలంగాణ రజక సంఘం తరఫున జిల్లా రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ ప్రతిరూపంగా చెప్పడం, స్ఫూర్తిని తీసుకోవటం ఆనందంగా ఉందని అన్నారు .

## కరాటే విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్టులు

బుర్గంపహాడ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:



కిరణ్ ఫునాకోషి షోటోకాన్ కరాటే అకాడమి తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు చిన్నారి బాలబాలికలకు బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు సారపాక గ్రామ పరిధిలో నిర్వహించారు. ఈ పోటిలో భద్రాచలం, బుర్గంపహాడ్ పరిసర ప్రాంతాలకు చెందిన సూమారు 40 విద్యార్థులు పాల్గొనగా, వారిలో ఎల్లో బెల్టు విభాగాంలో చిన్నారులు రిషిక, ఉజ్వల, ఆరెంజ్ బెల్ట్ విభాగాంలో కిరణ్, నవీన, ర్రుత్విక, తేజశ్రీ, పల్లవి, గ్రీన్ బెల్టు విభాగాంలో పి. సిద్దార్థ, ఛావేజ్, మనస్విని, చక్రీ, సత్య, దీనేష్, అభినవ్, మోషిక్, రితీక్, సతీష్, జీతేంద్ర, ప్రనవల్, సమీర్ తదితరులు ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ బెల్టులను సాదించారు. ఇదిలా ఉండగా ఈ బెల్టు టెస్ట్ పోటీలను కిరణ్ ఫునాకోషి షోటోకాన్ కరాటే అకాడమి చెందిన మాస్టర్స్ వి.సి చంద్రశేఖర్, పి.సురేష్, యాకుబ్, రవి, జిల్లా కరాటే ఆసోషియెషన్ బాధ్యులు బి.కిరణ్ సమక్షంలో నిర్వహించగా ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా బుర్గంపహడ్ అదనపు ఎస్సై నాగ బిక్షం పాల్గొని గెలుపొందిన బాల బాలికలకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రయివేటు పాఠశాల అడ్మిన్ స్టాఫ్ పి.రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బాల బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా బయాలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు

బూర్గం పహాడ్ నవంబర్ 9 ప్రభాతవార్త:



తెలంగాణ బయాలాజికల్స్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో బూర్గంపాడులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మండల ప్రతిభా పోటీలు నిర్వహించారు. సోమవారం ఈ ప్రతిభా పోటీలను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రవీంద్ర ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి, విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ఈ పోటీలను సారపాక పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి లక్ష్మణ్ మండల ఇన్చార్జీగా ప్రతిభా పోటీలను నిర్వహించగా, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్టు నందు తెలుగు మీడియంలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఎస్ వాణీ శ్రీ, శీలా రోషిని జెడ్పిహెచ్ఎస బూర్గంపాడు, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం కే వాలీ శ్రీ అలివేలు సారపాక, ద్వితీయ స్థానంలో ఆర్ఫా ఫాతీమా జెడ్పిహెచ్ఎస బూర్గంపాడులు నిలిచారు. విద్యార్థులకు సారపాక జీవ శాస్త్ర ఉపాధ్యాయులు డొనేట్ చేసిన ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రధానోపాధ్యాయులు రవీంద్రవిజేతలకు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 18న జరుగబోయే జిల్లా స్థాయి పోటీలకు కొత్తగూడెం నందు హాజరవుతారని, విద్యార్థులకు బహుమతులు అందించిన లక్ష్మణికి మండల హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో టీబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు జీవీ రామప్రసాద్, లక్ష్మణ్, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రకాష్, వైస్ సరోజినీ, శ్రీనివాసరావు, స్వరూప, పద్మ, విజయభాస్కర్లు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్ మండలంలోనే నెలకొల్పాలని బీఆర్ఎస్ పార్టీ ధర్నా

అశ్వాపురం, డిసెంబర్ 09, ప్రభాతవార్త.



అశ్వాపురం మండలానికి మంజూరైన నవోదయ స్కూల్ ను మండలంలోనే నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఆర్ ఐ లావణ్య కు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు కృషితో మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని బీజీ కొత్తూరు గ్రామంలో నవోదయ పాఠశాల నిర్మాణం కొరకు భూసేకరణ జరిగిందని, మరియు స్కూల్ వరకు బీ టీ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మూర్ఖపు ఆలోచనతో నవోదయ స్కూల్ ను పినపాక మండలానికి తరలించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని కాదని, పినపాక మండలంలోని గోపాలరావు పేటలో రెండు పంటలు పండే భూమిని కేటాయించడాన్ని అడ్డుకుంటామన్నారు. నవోదయ స్కూల్ ను అశ్వాపురం మండలంలో నే నెలకొల్పేందుకు మాకు సహకరించే పార్టీలను కలుపుకొని ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచు గట్ల వీరభద్రం, సూది రెడ్డి గోపిరెడ్డి, సున్నం రాంబాబు, నక్కన బో యిన పాపారావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల బాలుర డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

అశ్వాపురం, డిసెంబర్ 09, ప్రభాతవార్త.

మండల పరిధిలోని మిట్ట గూడెం లో వున్న గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలను సోమవారం (నాక్)నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ బృందం ఈ సందర్భంగా కళాశాలలో వున్న మౌలిక వసతులు, తరగతి గదులు, హాస్టల్ వసతులు, బోధన సిబ్బంది,విద్యా బోధన, కళాశాల కల్పించిన అన్ని వసతులను బృందం పరిశీలించింది. నేడు రెండవ రోజు (మంగళవారం) నాక్ బృందం కళాశాలను సందర్శించినుంది. ఈ కార్యక్రమంలో భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, నాక్ బృంద సభ్యులు ఎల్లప్ప మునిరాజు, లాల్ రిన్ థ్లంగా, దిలీప్ షేత్, కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు

అశ్వాపురం, డిసెంబర్ 09, ప్రభాతవార్త.

తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల కల సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం ఒరుగంటి వీరయ్య భవన్ లో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తుక్కా ని మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు మంచి పెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఆత్మ బలిదానాలను ఆపేందుకు,కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అని,ఆనాడు ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు సోనియా గాంధీకి అవకాశం వచ్చినా దేశ శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని తృణపాయంగా పదవిని కాదనుకున్నారని తెలియజేశారు. పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీనీ అధికారులకి తీసుకొచ్చి తెలంగాణ తల్లి సోనియమ్మ రుణం తీర్చుకున్న తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, కొండ బత్తుల ఉపేందర్, తెల్లం వీరభద్రం, బచ్చు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, గుర్రం చెన్నయ్య, మట్ట వీరభద్రారెడ్డి, నరసింహారావు,తాటి రాంబాబు, మేకల అంజిబాబు, లోడిగా నరసింహారావు,కలేటి వీరయ్య,భూక్య భద్రం, సామకూరి వెంకన్న, భూతం వెంకన్న, బజ్జంకి వెంకట చారి పకీరయ్య, పర్శబోయిన సోమ లింగం, కంబాల వెంకన్న, ఇలసాగారం కోటేశ్వరరావు, గొడ్ల నాగేశ్వరరావు, మాదినేని సుబ్బారావు, కంసానీ చలమయ్య, సోడే సత్యం, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సోనియగాంధీ జన్మదిన వేడుకలు

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 9

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్టంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం సోనియా జన్మదిన వేడుకలను ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను అలపించి,తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను, ప్రజాపాలన దినోత్సవాలను ఒకేరోజు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్ష రుణమాఫీ,ఒకే ఏడాదిలో 60 వేల ఉద్యోగుల భర్తీ,ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ం ాష్ట్రంలోని ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పథకాలతో దేశంలోనే తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నిజమైన తెలంగాణ తల్లి అంటే సోనియా గాంధీనేనని అన్నారు. రానున్న పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలను కోరారు. అనంతరం ఆయన సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం నిర్వహించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబతిని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జెక్క వెంకటేశ్వర్లు,ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు మదర్ సాహెబ్, పార్టీ సీనియర్ నాయకులు గీద సాయిబాబు,గొంది రాధ,గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాయం సమ్మక్క, తోలేం అర్జున్,యాలం బుజ్జిబాబు,బోడ లక్ష్మణ్ రావ్,జక్కుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టీఎస్యూటీఎఫ్ నూతన అధ్యక్షుడిగా మురళీ మోహన్ ఏకగ్రీవ ఎన్నిక

చర్ల, ప్రభాతవార్త :

కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్యూటీఎఫ్) 5వ మహాసభలో చర్ల మండలం ఎంపీపీఎస్ రామానుజపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బి. మురళీ మోహన్ ను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు బి.మురళీ మోహన్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలు వ్యతిరేకించాలని, ఉద్యోగులు ఓపీఎస్ వచ్చే వరకు పోరాటం చేయాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సి రెడ్డి, టీఎస్యూ టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా. రవి, రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.